# కర్నూలు । నంద్యాల వార్త

22 డిసెంబర్ 2025 సోమవారం పేజీలు 4


## నల్లమలలో.. పెద్దపులి మృతి..!?

: ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన వైనం
: వేటగాళ్ల ఉచ్చులో పడి మృతి చెందిదా..?
: రహస్యంగా విచారణ చేపట్టిన అటవీ శాఖ అధికారులు
: పెద్దపులి మృతిపై పలు అనుమానాలు వ్యక్తం

**ఆత్మకూరు డిసెంబర్ 19 ప్రభాతవార్త :** నల్లమల పెద్ద పులుల అభయ అరణ్యంలో ఓ పెద్దపులి మృతి చెందిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది ఈ పులి వేటగాళ్ల ఉచ్చులో పడి మృతి చెందిందా లేక ఇంటి దొంగల పనేనా అనే విషయంపై అటవీ శాఖ ఉన్నత అధికారులు రహస్యంగా విచారణ చేపట్టినట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం గత ఐదు రోజుల క్రితం నల్లమల లో పెద్దపులి టార్గెట్...!? అనే శీర్షిక పాఠకులకు ఇదివరకే తెలిసింది ఈ విషయం మరువకముందే పెద్దపులి మృతి చెందిన సంఘటన వెలుగులోకి రావడంతో అటవీ శాఖ ఉన్నతాధికారులు అప్రమత్తమయ్యారు ఆ పులి ఎలా మృతి చెందింది వేటగాళ్ల ఉచ్చులో పడిందా లేక ఇంటి దొంగలే వేటగాళ్లతో చేతులు కలిపి పులిని వేటాడే ప్రయత్నాలకు సహకరిస్తున్నారా..! అనే విషయంపై అంతు చిక్కడం లేదు, రహస్యంగా అటవీ శాఖలో విధులు నిర్వహిస్తున్న ఓ ఉద్యోగి దగ్గర పులి గోర్లు, చర్మం ఉన్నట్లు మరో సమాచారం నల్లమల్ల పెద్ద పులుల అభయ అరణ్యంలో వేటగాళ్లకు అటవీ శాఖ అధికారులకు మధ్య చాలెంజ్ గా మారింది పర్యావరణం పెద్ద



పులుల సంరక్షణ చేయాల్సిన అధికారులే తప్పులు చేశారా అనే విషయంపై అటవీశాఖ ఉన్నతాధికారులు అన్ని విధాలుగా దర్యాప్తు ముమ్మరంగా చేపట్టినట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం ఏది ఏమైనప్పటికీ వన్యప్రాణుల సంరక్షణ చేయాల్సిన అధికారులే తప్పిదాలు చేస్తున్నారా.. వేటగాళ్లతో చేతులు కలిపిన ఇంటి దొంగలని ఆ ఈశ్వరుడు కూడా కనిపెట్టలేడు అనే విషయం నేటికీ రహస్యంగానే మిగిలింది పెద్దపులి మృతి చెందిన వివరాలు పూర్తిస్థాయిలో వెల్లడిస్తారా రహస్యంగానే అటవీ శాఖ ఉద్యోగిని కాపాడుకుంటారా అనే విషయాన్ని వేచి చూద్దాం..!

## పోలియో చుక్కలు.. తప్పనిసరి..!



: 0-5 ఏళ్ల లోపు ప్రతి చిన్నారికి అవసరం : కలెక్టర్ సిరి
: జిల్లాలో 1,630 పోలియో బూత్‌లు ఏర్పాటు
: ఈరోజు మిస్ అయితే 22, 23 తేదీల్లో ఇంటింటి సర్వే ద్వారా టీకాలు
: బస్ స్టాండ్లు, రైల్వే స్టేషన్లలో ప్రత్యేక కేంద్రాలు

**కర్నూలు, డిసెంబర్ 21, ప్రభాతవార్త :** జిల్లాలో 0 నుంచి 5 ఏళ్ల లోపు ఉన్న ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి తల్లిదండ్రులను కోరారు. చిన్నారుల ఆరోగ్య పరిరక్షణకు పల్స్ పోలియో కార్యక్రమం అత్యంత కీలకమని ఆమె స్పష్టం చేశారు. ఆదివారం కర్నూలు నగరం ఏ క్యాంప్‌లోని ఇందిరాగాంధీ స్మారక నగరపాలక ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించి, 0-5 సంవత్సరాల లోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలు అవసరమని, చిన్నారుల భవిష్యత్తు భద్రంగా ఉండేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని తెలిపారు. పల్స్ పోలియో కార్యక్రమంలో జిల్లావ్యాప్తంగా వంద శాతం లక్ష్యాన్ని సాధించాలని అధికారులకు సూచించారు. జిల్లాలో సుమారు 3 లక్షల 52 వేల మంది ఐదేళ్లలోపు పిల్లలు ఉన్నారని, అవసరాన్ని దృష్టిలో ఉంచుకుని జిల్లాకు 6 లక్షల పోలియో డోసులు అందినట్లు తెలిపారు. మొత్తం 1,630 పోలియో బూత్‌లు ఏర్పాటు చేయడంతో పాటు, ప్రయాణంలో ఉన్న పిల్లల కోసం బస్ స్టాండ్లు, రైల్వే స్టేషన్లలో ప్రత్యేక పోలియో కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఈరోజు ఎవరైనా చిన్నారులు పోలియో చుక్కలు వేయించుకోలేకపోతే, డిసెంబర్ 22, 23 తేదీల్లో వైద్య బృందాలు ఇంటింటికి వెళ్లి మిస్ అయిన పిల్లలకు పోలియో చుక్కలు వేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్‌ఓ డాక్టర్ భాస్కర్ రాజు, కార్పొరేటర్ పద్మలత, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## రైతుకు అంతా.. వ్యయ(మే)సాయం లేదు..!

**- కర్షకుని కంట.. కన్నీరు మిగిల్చిన 2025**

**మరో వారం రోజుల్లో ముగిసిపోతున్న 2025 సంవత్సరం రైతుకు అంతగా కలసి రాలేదనే చెప్పాలి..ఏడాదంతా సాగులో వ్యయమేతప్ప సాయం దొరకలేదు..ఈ సంవతరం కర్షకుడిని కలవరం పెట్టి కన్నీరు మిగిల్చింది.. జిల్లాలోని రైతాంగానికి ఎక్కువగా నష్టాలనే చవిచూపింది.. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా రైతులు జిల్లాలో ఖరీఫ్‌లో పంటలు నష్టపోవాల్సి వచ్చింది.. ముఖ్యంగా వరి రైతులు ఈ ఏడాది కూడా బాగా దెబ్బతిన్నారు.. ఖరీఫ్ ప్రారంభంలో వాతావరణ పరిస్థితులు కొంత ఆశాజనకంగాఉన్నప్పటికీ, ఆ తరువాత మాత్రం కొన్ని ప్రాంతాల్లో వర్షాభావ పరిస్థితుల కారణంగా అనేక మంది రైతుల పంటలు ఎండిపోయినష్టపోగా, తుఫాన్‌లు, భారీ వర్షాల కారణంగా జిల్లాలో అనేక ప్రాంతాల్లో రైతాంగం బాగా నష్టపోవడం జరిగింది.. కొన్ని మండలాల్లోరైతులు ఎక్కువ శాతం పంటలు మునిగిపోవడంతో నష్టపోగా మరి కొన్ని మండలాల్లో కూడా రైతులు కొంత మేరకు నష్టాన్ని చవిచూడాల్సి వచ్చింది..**



**కోసిగి, డిసెంబరు 21, ప్రభాతవార్త :** ఖరీఫ్ ఆరంభం జూన్‌లో కురిసిన వానలకు జిలా్ల రైతాంగం ముందస్తుగానే కాస్తా సంబర పడ్డారు.. దీంతోఖరీఫ్ పనులు ప్రారంభించారు.. కొంతమే రకు వర్షాధార భూము లైన మెట్ట ప్రాంతా లలో కూడా జూన్ నెలలోనే ఖరీఫ్ పనులు ప్రారంభిం చారు.. అయితే ఆ తరువాత వర్షాలు కురువక పోవడంతో రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడ్డారు.. విత్తనాలు మొలకెత్తినప్పటికీ, అవి వర్షాలు లేక ఎండిపోయాయి.. జూలై, ఆగస్టులల్లో కూడా సరైన వర్షాలు లేకపోవడంతో మెట్ట ప్రాంతాలలో రైతులుబాగా నష్టపోయారు.. ఆ సమయంలో ఆయకట్టు రైతులకు మాత్రం తుంగభద్ర ప్రాజెక్ట్‌కు సంబంధించి ఇరిగేషన్ ప్రాజెక్టుల నుంచికాలువల ద్వారా విడుదల అయిన సాగునీటితో కొంత మేరకు పంటలను ఎండిపోకుండా చూసుకోగలిగారు.. అయితే సెప్టెంబరు నెలాఖరున, అక్టోబరు మొదటి వారంలలో కురిసిన భారీ వర్షాలకు జిల్లాలో వరి మొక్కలు అనేక ప్రాంతాలలో నీట మునిగి రైతులుతీవ్రంగా నష్టపోయారు. అయితే అవి పెద్దగా..

• వివరాలు 2లో



## పోలియోను శాశ్వతంగా నిర్మూలించేందుకు.. సమిష్టిగా కృషిచేద్దాం

**- మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి**

**నంద్యాల, డిసెంబరు 21, ప్రభాతవార్త ప్రతినిధిః** సమాజం నుంచి పోలియోను శాశ్వతంగా నిర్మూలించేందుకు సమిష్టిగా కృషిచేద్దామని రాష్ట్ర రోడ్లు, భవనాలు, పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి అన్నారు. ఆదివారం బనగానపల్లె పట్టణంలోని ప్రియదర్శిని పాఠశాలలో పల్స్ పోలియో చుక్కల కార్యక్రమంలో మంత్రి పాల్గొని చిన్నారులకు స్వయంగా పల్స్‌పోలియో చుక్కలు వేశారు. ఈసందర్భంగా మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి మాట్లాడుతూ ఐదేళ్ళలోపు చిన్నారులందరికి పోలియో చుక్కలు వేయించాలని రెండు పోలియో చుక్కలు చిన్నారుల నిండు జీవితానికి భరోసాగా ఉంటుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా గ్రామ గ్రామాన ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రభుత్వ కార్యాలయాల్లో పల్స్‌పోలియో కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు.





## ఉపాధికి.. గడ్డు కాలం..!

- ఉపాధి పథకం పేరుతో పాటు కొన్ని మార్పులు
- కేంద్ర ప్రభుత్వ వాటా కుదింపు
- సకాలంలో వేతనాలు అందక తగ్గిపోయిన కూలీలు
- తాజా నిర్ణయంతో మరింత కష్టకాలం

**మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పేరును వికసిత్ భారత్ గాయరంటీ ఫర్ రోజ్ గార్ అండ్ అవిజక మిషన్ గ్రామీణ్ (వీబీ-జీరామ్ జీ)గా కేంద్ర ప్రభుత్వం మార్చడంతో పాటు కొన్ని మార్పులు చేసింది. దీని ప్రభావం గ్రామీణ ప్రాంతాల్లోని కూలీల జీవనంతో పాటు అభివృద్ధి పనులకు సైతం తీవ్ర విఘాతం కలిగించే పరిస్థితి కనిపిస్తోందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. వివరాల్లోకి వెళితే.. ఆలూరు నియోజకవర్గంలోని హాలహర్వి, ఆస్పరి, దేవనకొండ, చిప్పగిరి, హొళగుంద, ఆలూరు మండలాల్లో సుమారు 85 వేల జాబ్‌కార్డులు ఉన్నాయి. ప్రతిఏటా దాదాపు లక్ష మందికి పైగా వ్యవసాయ కూలీలు వ్యవసాయ పనులు లేని సమయంలో ఉపాధి పనులకు వెళ్లి జీవనం సాగిస్తున్నారు.**

**హాలహర్వి, డిసెంబరు 21, ప్రభాతవార్త;**

**- తగ్గించిన కేంద్ర ప్రభుత్వం వాటా**

ఉపాధి హామీ పథకంలో ఇప్పటివరకు కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న వాటా 90 శాతం, రాష్ట్ర వాటా 10 శాతంగా ఉండేది. కొత్తగా అమల్లోకి వచ్చిన విధానం ప్రకారం కేంద్ర ప్రభుత్వం వాటా 60 శాతానికి కుదించారు. దీని వల్ల ఉపాధి పనులతో పాటు మెటీరియల్ కంపోనెంట్ కింద ఇచ్చే నిధులకు కూడా కోత పెట్టడంతో గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి పనులపై ప్రభావం చూపుతోందన్న ఆందోళన నెలకొంది. ఈ నిర్ణయం వల్ల ఉపాధి కూలీలకు గతంలో మాదిరిగా ఉపాధి దొరికే అవకాశం కూడా ఉండదన్న భావన వ్యక్తమవుతోంది.

**- సగానికి పైగా తగ్గిపోయిన కూలీలు**

ఉపాధి హామీ పథకంలో ఒక్క చెరువు పని మినహా ఇతర పనుల వల్ల వచ్చే వేతనం గిట్టుబాటు కాకపోవడంతో కూలీల హాజరు తగ్గిపోతుంది. దీనికి తోడు వేతనాలు సకాలంలో అందని ప్రభావం కూడా ఉపాధి పనులపై పడింది. నెలల తరబడి వేతనాలు పెండింగ్‌లో ఉండడంతో ఉపాధి కూలీలు ఉపాధి పనులకు రావడానికి వెనుకాడుతున్నారు.

**- పని దినాలు 125 రోజులకు పెంచినా ఫలితం శూన్యం**

జాబ్‌కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి వంద రోజులు పని దినాలు 125 రోజులకు పెంచినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించినా ఈ పెంపు ఏ మాత్రం ఉపయోగం లేదని పలువురు ఉపాధి కూలీలు అంటున్నారు. వాస్తవానికి వంద రోజులు పని దినాలకు సంబంధించి ఉపాధి పనులకు వస్తున్న రోజులకు రాష్ట్రం సగటున గత ఐదేళ్లలో 50 రోజులకు మించి లేక పోగా వరుసగా 51, 52, 55 పనులు చేసిన సగటు 38 రోజుల పని దినాలు మాత్రమే ఉన్నాయి. దీంతో కేంద్ర ప్రభుత్వం 125 రోజులు పని దినాలు పెంచినా ఫలితం ఉండదన్న అభిప్రాయం కూలీలు వ్యక్తం చేస్తున్నారు.

## చిన్నారి బంగారు భవిష్యత్తుకు.. రెండు చుక్కలు

**- జిల్లాలో 2.35 లక్షల మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయడం లక్ష్యం : జిల్లా కలెక్టర్**

**నంద్యాల, డిసెంబరు 21, ప్రభాతవార్త ప్రతినిధిః** 0-5 సంవత్సరాలలోపు చిన్నారులందరికి రెండు పోలియో చుక్కలు వేయించి తమ చిన్నారి బంగారు భవిష్యత్తుకు నిండు నూరేళ్ల రక్షణ కల్పించాలని జిల్లా కలెక్టర్ జి రాజ కుమారి పేర్కొనా న్నరు. ఆదివారం నంద్యాల పట్టణం నూనెపల్లె ప్రాంతంలోని ఠాగూర్ పురపాలక ప్రాథమిక పాఠశాలలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని కలెక్టర్ ప్రారంభించారు. కార్యక్రమంలో కలెక్టర్‌తో పాటు జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్, రాష్ట్ర వైద్యశాఖ జాయింట్ డైరెక్టర్ దేవసాగర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా.వెంకటరమణ తదితర వైద్యసిబ్బంది పాల్గొన్నారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ జి రాజకుమారి మాట్లాడుతూ 0-5 సంవత్సరాల లోపు పిల్లలందరికి పోలియో చుక్కలు వేయించి తమ చిన్నారుల



బంగారు భవిష్యత్తుకు రక్షణ కల్పించాలన్నారు. దేశవ్యాప్తంగా 1995 నుంచి పల్స్‌పోలియో కార్యక్రమాన్ని నిరంతరంగా నిర్వహిస్తున్నామని పోలియో రహిత దేశంగా భారత్ నిలవాలన్నదే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రధాన లక్ష్యమన్నారు. పోలియో వ్యాధి మూడు రకాలుగా (టైప్-1, టైప్-2, టైప్-3) ఉంటుందని ఇందులో టైప్-2, టైప్-3 రకాలు ప్రపంచ వ్యాప్తంగా అన్నిదేశాల్లో పూర్తిగా నిర్మూలించబడినట్లు తెలిపారు. ఈఏడాది జిల్లాలో 2.35 లక్షల మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయనున్నట్లు తెలిపారు. ప్రయాణాల్లో ఉన్న పిల్లల సౌకర్యార్థం బస్‌స్టేషన్లలో, రైల్వేస్టేషన్లు, మార్కెట్ ప్రాంతాలు తదితర ప్రాంతాల్లో 46 ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అంగన్వాడీ కేంద్రాల్లో ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు శారీరక, మానసిక ఎదుగుదలకు అవసరమైన అన్నిరకాల పోషకాహారం అందిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ఎంత జాగ్రత్తగా చూసు కుంటారో ప్రభుత్వం కూడ అదేరీతిలో పిల్లల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని అన్నిరకాల సౌకర్యాలు కల్పిస్తుందన్నారు.

## పోలియో చుక్కలు చేయడం వల్ల వైరస్ ను నివారించవచ్చు

**: ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్‌రెడ్డి**

**డోన్ రూరల్ డిసెంబర్ 21 ప్రభాతవార్త :** పోలియో చుక్కలు వేయడం వల్ల పక్షవాత ప్రాణాంతకమైన వైరస్ ను నివారించవచ్చని డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్యప్రకాశ్ రెడ్డి అన్నారు ఆదివారం పట్టణంలోని ఎంపీపీ స్కూల్ నందు ఏర్పాటుచేసిన పోలియో చుక్కల కేంద్రాన్ని పరిశీలించి అక్కడకొచ్చిన టువంటి పిల్లలకు పోలిచిక్కులను వేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ పోలియో చుక్కలు వేయడం వల్ల పిల్లలకు వివిధ వ్యాధిలను నివారించవచ్చని పేర్కొన్నారు కావున ఐదు సంవత్సరంలోపు పిల్లలకు పోలియో చుక్కలు వేయించే బాధ్యత ప్రతి తల్లిదండ్రులపై ఉందని తెలిపారు కావున పిల్లలు ఉన్నవారు పోలియో చుక్కలు వేయించుకొని పిల్లలకు వ్యాధులు రాకుండా రక్షించుకోండని ఆయన ప్రజలకు సూచించారు ఈ కార్యక్రమంలో డాక్టర్లు చెన్నకేశవులు మహర్షి సిడిపిఓ మేడం మున్సిపల్ కమిషనర్ ఎస్ ప్రసాద్ గౌడ్ టిడిపి నాయకులు కోట్రికే పని రాజ్ పెద్ద కేశవయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు



## అరాచకాలు.. ఆపేదెవరు..!

**ఆయన మాజీ ఎంపీపీ కర్నూలు జిల్లా వెల్దుర్తి మండలం ప్రస్తుతం అధికార పార్టీలో ప్రముఖుడు. దీపం ఉండగానే ఇల్లు చక్కదిద్దుకోవాలనే తపనతో తమ పార్టీ అధికారంలో ఉండగానే నాలుగు రాళ్లు వెనకేసుకుందామనే ఆలోచన ఆయనది. ఒక అనుచర ఘణాన్ని (చోటా గ్యాంగ్) ఏర్పాటు చేసుకుని మండలంలో భూకబ్జాలు, ఇసుక, ఎర్రమట్టి, ప్రభుత్వ పాఠశాలలపై పెత్తనం, నిధుల స్వాహాలు, అమాయక ప్రజలపై దౌర్జన్యాలతో దురగతాలకు పాల్పడుతున్నాడు. ఈయన ఆగడాలను భరాయించలేక గన్ లైసన్సులు కావాలని స్థానికులు ఎస్పీకి మెరపెట్టుకున్నారు. ఈయనపై కర్నూలు జిల్లా ఎస్పీ, కలెక్టరుకు పలు పిర్యాదులు అందాయి. ఆ పిర్యాదులు ఏమైనవో ఇంత వరకూ తెలియడంలేదు.**



**కర్నూలు డిసెంబర్ 21, ప్రభాతవార్త ప్రతినిధి:** వెల్దుర్తి మండల కేంద్రంలో ప్రభుత్వ పాలన ఉన్నదా లేదా అనే అనుమానాలు కలుగుతున్నాయి. ఆ అజ్ఞాని చెప్పిందే శాసనంగా నడుస్తోందా అని సందేహాలు లేకపోలేదు. మూడు రోజుల క్రితం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అశాంఘిక కార్యకలాపాలకు శాంత భద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తుల పట్ల పోలీసులు చర్యలు తీసుకోవడానికి వెనకాడరాదని సూచించారు. స్థానికంగా పార్టీలో కొనసాగుతూ పార్టీకి నష్టం కలిగించే భూవివాధాలు, కబ్జాలు, మైనింగ్ మాఫియా కార్యకలాపాలకు పాల్పడే ఎంతటి వారినైనా వదలిపెట్టవద్దని హెచ్చరించారు. ఇలాంటి వ్యక్తులపై రౌడీ షీట్ ఓపెన్ చేసి, పీడీ యాక్ట్ చట్టం ప్రయోగించి జైల్లో వేయాలని స్వయంగా సీఎం ఎస్పీల సమావేశంలో ఆదేశించారు. పాలనలో స్థానిక నాయకుల ప్రమేయాన్ని ఎట్టిపరిస్థితిలో అంగీకరించరాదని సూచించారు. వెల్దుర్తి మండలంలో మాజీ ఎంపీపీ ఆగడాలు ఇలా ఉన్నాయి. స్థానికి భాస్కర్ శెట్టి పొలంలో అక్రమంగా దౌర్జన్యానికి పాల్పడి తన పొలానికి రోడ్డును నిర్మించుకోవడం జరిగింది. అడ్డు చెప్పిన ఆయనపై దౌర్జన్యానికి పాల్పడినట్టు తెలిసింది. ఈ విషయంపై స్థానికి పోలీసు స్టేషన్లో ఫిర్యాదు కూడా ఉన్నట్లు తెలిసింది. అదేవిధంగా సర్వే నంబర్ 446- 1ఎ, 446- 1సి, పొలంలో రస్తా లేకుండా కూడా దౌర్జన్యంగా తన పొలానికి దారిన వేసుకు బెదిరింపులకు దిగాడు. భాస్కర్ శెట్టి భార్య తల్లిని సైతం నోటికి వచ్చినట్లు బండ బూతుల తిట్టి, అడ్డు వస్తే ప్రాణాలు గాలిలో కలిసిపోతాయని హెచ్చరించారు. అదేవిధంగా పశుల ఈశ్వరయ్యా సంబంధించిన దళితులు భూమిని సైతం ఆక్రమించాడు. పేదలకు ప్రభుత్వం ఇచ్చిన పట్టాలను తనదగ్గర ఉంచుకుని ఆ భూమిని సైతం ఆక్రమించాడు. ఈ పొలంలో మహాత్మాజ్యోతీరావు ఫూలే పాఠశాలకు అదనపు గది విడుదలైన 15లక్షలన 80 వేల రూపాలయను దిగమింగేందరకు పన్నాగం పన్ని ఆ పొలంలో ఒక గదిని నిర్మించి 6 లక్షల రూపాయలు పైచిలుకు నగదను కాజేసినట్లు తెలిసింది. ఈ విషయంలో స్థానిక ఎంఈవో హస్తం ఉన్నట్లు తెలిసింది. బలహీనుల పొలాలను దౌర్జన్యంగ ఆక్రమించి సబ్ రిజిస్టర్ ఎమ్మార్వోలను తన అధికార బలంతో ఉపయోగించ కుని పొలాలను సైతం ఆన్లైన్లో ఎక్కించుకున్న సంఘటనలు కూడా ఉన్నాయి. ఇవి చాలవు అన్నట్లు ప్రభుత్వ పాఠశాలలపై ఈ పెత్తనం చలాయిస్తూ నెల సరి మామూళ్లు కావాలని వేధిస్తున్నట్లు సమాచారం. ఇందుకు తల ఒగ్గని పాఠశాలల ప్రిన్సిపాళ్లపై ఆయన అనుచరులను ఉసిగొల్పుతూ సమస్యలు సృష్టిస్తున్నారు. పేదలకు ఇచ్చిన సర్వేనెంబర్ 466-1బి ఎకరా భూమిని ప్లాట్లుగా వేసి విక్రయించాడు. 466-2ల మూడెకరాలు ఎనబైమూడు సెంట్లు, భూమిని ఆక్రమించాడు...

• వివరాలు 2లో

## జగన్మోహన్ రెడ్డి పాలన .. సువర్ణ అధ్యాయం.. కాటసాని

**: ఘనంగా మాజీ ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు**

**బనగానపల్లె డిసెంబర్ 21 ప్రభాతవార్త :** నూతన ఆంధ్ర ప్రదేశ్ చరిత్రలో జననేత మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలన సువర్ణ అధ్యాయమని వైయస్సార్ పార్టీ మాజీ శాసనసభ్యులు కాటసాని రామిరెడ్డి అన్నారు. ఆదివారము మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదినం సందర్భంగా పట్టణంలోని కాటసాని రామిరెడ్డి స్వగృహంలో పార్టీ కార్యకర్తలు అభిమానులు కూడి వచ్చిన ప్రజాభిమానుల మధ్య జననేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహనరెడ్డి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే కాటసానిరామిరెడ్డి వైఎస్ఆర్సిపి అవుకు మండల కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి లు కేకును కట్ చేసి మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన స్థానిక ఏరియా ఆసుపత్రిలో రోగులకు పండ్లు,బ్రెడ్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ జననేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పరిపాలన ఒక సువర్ణ అధ్యాయనం. ఆయన ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో విద్య,వైద్య,వ్యవసాయ రంగాలకు పెద్ద పీట వేసారని కరోనా కష్ట కాలంలో సైతం సమర్థవంత పరిపాలన అందించిన ప్రజా నాయకుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వైఎస్ఆర్ పార్టీ నాయకులు అభిమానులు కార్యకర్తలు కాటసాని అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# జనం మెచ్చిన నేత జగనన్న..

- ఆదోనిలో ఘనంగా పార్టీ అధినేత, మాజీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు
- పార్టీ శ్రేణులు, అభిమానుల మధ్య కేకు కట్ చేసిన మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి



**ఆదోనిటౌన్, డిసెంబరు 21, ప్రభాతవార్త;** జనం మెచ్చిన నేత జగనన్న (మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి) అని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధికి ఎంతో కృషి చేశారని ఆదోని వైఎస్సార్సీపీ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 53వ జన్మదిన వేడుకలను పార్టీ కార్యాలయం వద్ద ఘనంగా నిర్వహించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి పెద్ద ఎత్తున బైకు ర్యాలీ నిర్వహించారు. పార్టీ శ్రేణులు, అభిమానుల మధ్య మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి కేకు కట్ చేసి అందరికీ పంచి పెట్టారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి, ఎమ్మెల్సీ డాక్టర్ మధుసూదన్ మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి ఇలాంటి పుట్టిన రోజు వేడుకలను మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఆయన ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అనేక సంక్షేమ పథకాలను అమలు చేసి ప్రజలకు అందించాడన్నారు. ఎందరో నిరుపేదల కష్టాలను, సమస్యలను పరిష్కరించాడన్నారు. 2029లో వచ్చేది జగనన్న పాలనే అని, ప్రజలు పట్టం గట్టేందుకు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. అనంతరం జీవనజ్యోతి వృద్ధాశ్రమంలో అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ జిల్లా ఉపాధ్యక్షులు చంద్రకాంత్‌రెడ్డి, పట్టణాధ్యక్షులు బి.దేవా, మహేందర్‌రెడ్డి, సన్నీ, నాయకులు తాయన్న, రంగస్వామి, ఉచ్చీరప్ప, భాస్కర్, ఇక్బాల్, ఏసోబు, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## అజ్ఞాని అరాచకాలు.. ఆపేదెవరు..!

**(మొదటి పేజీ తరువాయి ) :** పట్టా , ప్రభుత్వ, డీ పట్టా, అసైన్డ్,పోరంబోకు భూములు కాదని మండలంలోని కొన్ని దేవాలయాలలోన కొండల్లోన నిధుల తవ్వకాలు జరిపినట్లు వినిపిస్తోంది. అదేవిధంగా ఈయన అనుచరులు ప్రభుత్వ పాఠశాలలపై కన్నేసి పనిచేస్తున్న గెస్టు టీచర్ను తొలగించాలని, నాన్ టీచింగ్ స్టాఫ్ను తొలగించాలని స్థానికి ప్రిన్సిపాల్పై అనేక వత్తిడిలు తీసుకొచ్చారు. సంబంధిత ప్రిన్సిపాల్ మాజీ ఎంపీపీ ఆగడానలు అడ్డు కోవడంతో ఆమెను బెదిరింపులకు గురిచేస్తూ పరోక్షంగా చంపుతామని హెచ్చరికలు జారీచేసినట్లు తెలిసింది. ఈ విషయంపై సంబంధిత స్కూల్ ప్రిన్సిపల్ ఎస్పీకి మాజీ ఎంపీపీ, అనుచరుల నుంచి ప్రాణ హాని ఉందని పిర్యాదు చేసింది. స్థానికంగా ఎమ్మెల్యే సైతం ఈయన ఆగడాలపై అసమ్మతితో ఉన్నట్లు తెలిసింది. ఇన్న దురాగతాలు జరుగుతున్నా జిల్లా ఉన్నతాధికారులకు ఫిర్యాదుల ఇచ్చినా స్థానిక పోలీసు యంత్రాంగం గానీ రెవెన్యూ అధికారులు గానీ ఎలాంటి చర్యలు తీసుకున్నట్లు కనిపించ డంలేదు. మాజీ ఎంపీపీ ఆగడాలు ఇలాగే కొనసాగితే మండలంలో అధికార పార్టీ విశ్వసనీయత కోల్పోతోందని స్థానికి అంటున్నారు. అరాచకాలకు పాల్పడే ఇలాంటి వ్యక్తులపై పోలీసు యంత్రాంగం దృష్టి సారించి కఠనంగా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుచున్నారు. జిల్లా స్థాయిలోని అధికార పార్టీ నాయకులు ఇలాంటి వారిపై చర్యలు తీసుకునేలా చూడాలని ప్రజలు కోరుచున్నారు.

## రైతుకు అంతా.. వ్యయ(మే)సాయం లేదు..!

**(మొదటి పేజీ తరువాయి ) :** రైతాంగానికి నష్టం కలిగించన ప్పటికీ, నవంబరు నెలలో వచ్చిన మొంథా తుఫాన్ జిల్లారైతాంగానికి తీవ్ర నష్టం కలిగించిందని చెప్పవచ్చు కాగా.. మంత్రాలయం నియోజక వర్గంతో పాటు నదీతీర ప్రాంతాల్లో వేల ఎకరాల్లో,వెన్ను వేసిన వరి మొక్కలు వంగిపోవడంతో రైతులు కన్నీటి పర్యంతమయ్యారు.. ఇక రెండు, మూడు రోజుల పాటు పొలాలల్లో నీరు తగ్గకపోవడంతో రైతులు వరి పంటలు పలు ప్రాంతాల్లో నష్టపోవాల్సి వచ్చింది.. అదే సమయంలో భారీగా వీచిన గాలులకుపత్తి, మిరప, ఇతర పంటలు కూడా నష్టం వాటిల్లింది..జిల్లాలో మొత్తం మీద ఈ సంవత్సరం ఖరీఫ్‌లో దాదాపు 30 వేల ఎకరాలవరకు వరితో పాటు వివిధ రకాల పంటలకు నష్టం వాటిల్లినట్లుగా స్పష్టమవుతోంది.. జిల్లా అధికార యంత్రాంగం మొంథా తుఫాన్‌కుసంబందించిన పంట నష్టాలకు సంబందించి ప్రభుత్వానికి నివేధిక అందించనట్లు తెలుస్తోంది.. అయితే ప్రభుత్వ పరంగా ఇంతవరకు రైతులకు ఎలాంటి సాయం ప్రకటించలేదు.. పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రులు,శాసనసభ్యులు హామి ఇస్తున్నారు.. గానీ ఏ మేరకు పంట నష్ట పరిహారం అందిస్తారన్నది మాత్రం ప్రకటించకపోవడంతో పంటనష్టపోయిన రైతులు ప్రభుత్వ సాయం కోసం ఎదురు చూస్తున్నే ఉన్నారు..ఏదీ ఏమైనా ఈ 2025 సంవత్సరం మాత్రం రైతులకు కన్నీరే మిగిల్చిందని చెప్పవచ్చు..

## సనాతన ధర్మం విశ్వవ్యాప్తం



**అవుకు, డిసెంబర్ 21, ప్రభాతవార్త:** ఎంతో విశిష్టత కలిగిన సనాతన ధర్మం విశ్వమంతట వ్యాపించి ఉందని ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు పేర్కొన్నారు. అవుకు మండల కేంద్రంలో ఆదివారం ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన హిందూ ఆత్మీయ సమ్మేళనానికి వందలాది హిందువులు తరలివచ్చారు. విశిష్ట అతిథిగా శ్రీ శ్రీ శ్రీ రామ్మోహన్ స్వామీజీ, గౌరవ అతిథిగా జిల్లా బాలవికాస్ సహ సంయోజక సాయి సృజన, ఆర్ఎస్ఎస్ కర్నూలు విభాగ్ ప్రౌఢ ప్రముఖ్ ఎర్రగుంట రాంప్రసాద్ హాజరై హిందూ ధర్మ విశిష్టతను ప్రజలకు వివరించారు. ముందుగా భారీగా తరలివచ్చిన హిందూ సమ్మేళనంతో కాషాయ జెండాలతో, జైశ్రీరామ్ అంటూ అవుకు పట్టణ పురవీధుల్లో కోలాట ప్రదర్శన నిర్వహించారు. కేబీఎన్ పాఠశాల లో సమావేశం నిర్వహించి, కులం మన ఇంటి వరకే పరిమితం కావాలని గడప దాటితే మనమంతా హిందువులమే అనే భావన ఏర్పాటు చేసుకోవాలన్నారు, ప్రతి హిందువులో ఆత్మవిశ్వాసం నింపుకోవా లని ప్రతి బస్తీల్లో హిందుత్వ వాతావరణం తీసుకురావాలని సూచించారు. హిందూ సమ్మేళన నిర్వహణ సమితి అధ్యక్షుడు తల్లం నాగభూషణం శెట్టి, ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ సి.ఎం.జగన్మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు

**ఆస్పరి,డిసెంబరు 21,ప్రభాతవార్త:** మండల కేంద్రమైన ఆస్పరిలో మాజీ సి.ఎం.జగన్మోహన్‌రెడ్డి 23వ జన్మదిన వేడుకలను వైసిపి ఎస్సీసెల్ రాష్ట్ర కార్యదర్శి గుడిసె మహానంది ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆదివారం వైయస్సాఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళీలు అర్పించారు. అనంతరం కేక్ కట్‌చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతు గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందాలంటే జగన్‌మోహన్‌రెడ్డికే సాధ్యమవుతుందని, వైసిపి హాయాంలో రైతులకు, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండ పథకాలు అంధించడం జరిగిందన్నారు. 2029 ఎన్నికలలో వైసిపి విజయం సాధించి జగన్ సి.ఎం.అవుతారని ఆయన తెలిపారు. వైసిప నాయకులు తెవుల ప్రకాష్ యాదవ్, మహేంద్ర, వీరేష్, వెంకి పాల్గొన్నారు.

## 23న వివిధ కేసులలో పట్టుబడిన వాహనాలు వేలం

**నందికొట్కూరు,డిసెంబరు 21,ప్రభాతవార్త:** ఈ నెల 23న స్థానిక ఎక్సైజ్ స్టేషన్ ఆవరణంలో వివిధ కేసులలో పట్టుబడిన ద్విచక్ర వాహనాలను వేలం నిర్వహిస్తున్నట్లుగా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ రామాంజనేయులు తెలిపారు. కర్నూలు ఎక్సైజ్ డిప్యూటి కమీషన్ శ్రీదేవి, నంద్యాల జిల్లా ఎక్సైజ్ అధికారి ఎస్.రవికుమార్ ఆదేశాల మేరకు జిల్లా అసిస్టెంట్ సూపరింటెండెంట్ వి.రాముడు ఆధ్వర్యంలో 23న ఉదయం 10 గంటలకు 9 వాహనాలను బహిరంగ వేలం వేయబడునని తెలిపారు. వేలం పాటలో పాల్గొనే ఔత్సాహికులు ప్రభుత్వ నిభంధనల మేరకు తగిన దరావత్తు చెల్లించి పాల్గొనాలని ఆయన తెలిపారు

## ఘనంగా వై.యస్.జగన్మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు



**తుగ్గలి,డిసెంబరు 21,ప్రభాతవార్త:** ఎన్నికల్లో స్వప్రయోజనాల కోసం ఎడాపెడా హామీలు ఇచ్చి వాటిని అమలు చేయకుండా మోసం చేసిన కూటమి ప్రభుత్వంపై విసుగుచెందిన రాష్ట్ర ప్రజలందరు జగన్ పరిపాలన కోసం ఎదురు చూస్తున్నారని వైయస్సార్సీపి రైతువిభాగపు రాష్ట్ర కార్యదర్శి ఎం.శ్రీనువాసరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు జిట్టా నాగేష్ ఎం.చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రమైన తుగ్గలిలోని ఎం.శ్రీనివాసరెడ్డి స్వగృహం నందు మాజీ సి.ఎం.వై.యస్. జగన్మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. వైసిపి నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి సంభరాలు చేసుకున్నారు. నాయకులు మాట్లాడుతు చరిత్రలో ఎవరు చెయ్యని విధంగా సుపరిపాలన అంధించిన ఘనత జగన్‌మోహన్‌రెడ్డి కే దక్కుతుందన్నారు. రాజకీయాలలో వై.యస్.జగన్మోహన్‌రెడ్డి ప్రస్తావన ఒక చరిత్ర ఇచ్చిన మాటకు కట్టుబడి ఎందరికో ఆదర్శరపాయుడు అయ్యారని కొనియాడారు. రాజకీయాలలో ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలనే విలువలకు వై.యస్. జగన్ నిలువెత్తు నిదర్శనం అన్నారు. పెద్ద సంఖ్యలో మండలంలోని వైసిపి నాయకులు కార్యకర్తలు వైయస్ విగ్రహం వరకు ర్యాలీ చేసి దివంగత మాజీ ముఖ్యమంత్రి వై.యస్.రాజ శేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళీలు అర్పించారు. వైసిపి నాయకులు, జడ్పీటిసి పులికొండ నాయక్, వైస్ ఎంపిపి మల్లికార్జునరెడ్డి, టిఎండి హుస్సేన్, శభాష్‌పురం హనుమంతు, రామచంద్రారెడ్డి, రాతన మోహన్‌రెడ్డి, కడుమకుంట్ల అమర్నాథ్‌రెడ్డి, ఎంపిటీసి ఎర్ర నాగప్ప, గుంత రఘు, రాఘువరెడ్డి, గోవిందు, గంగాధర్, సత్యప్ప, సంఘాల సురేష్, బొందిమడుగుల ఈశ్వర్‌రెడ్డి, ఎంపిటిసి సుంకన్న, నునుపరాల ప్రతాపరెడ్డి, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కిడ్నీ బాధితుడికి రూ.10 వేలు ఆర్థిక సాయం



**దేవనకొండ, డిసెంబరు 21, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన దేవనకొండ గ్రామంలో పారిశుద్ధ్య కార్మికుడిగా పనిచేస్తూ కిడ్నీలు పాడై అనారోగ్యానికి రామాంజనేయులు గురయ్యాడు. విషయం తెలుసుకున్న గ్రామ వైసీపీ నాయకుడు ఎర్రగోటి అంజి మండల జెడ్పీటీసీ కిట్టు ఆధ్వర్యంలో ఆదివారం బాధితుడికి రూ.10 వేలు ఆర్థిక సాయం అందించారు. ఎస్సీ కాలనీలో నివాసముంటూ గత కొన్ని నెలల నుంచి అనారోగ్యానికి గురై మంచానికే పరిమితమైన రామాంజనేయులను మరి కొంతమంది సేవామూర్తులు ముందుకొచ్చి ఆదుకోవాలని వారు కోరారు.

## 24న హిందూ సమ్మేళనం

**నందికొట్కూరు,డిసెంబరు 21,ప్రభాతవార్త:** ఈ నెల 24న సాయంత్రం 4 గంటలకు స్థానిక అలువాల సత్రం నందు హిందూ సమ్మేళనం కార్యక్రమము నిర్వహిస్తున్నట్లు నందికొట్కూరు హిందూ సమ్మేళన మండలి నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికిముఖ్య అతిథులుగా పూజ్యశ్రీ ఆచార్య అభినవ శంకరానంద వేదాంత్ శివం ఫౌండేషన్ అధ్యక్షులు, యర్రగుంట్ల రాంప్రసాద్ ఆర్.ఎస్.ఎస్ కర్నూలు విభాగం వారు హాజరు అవుతున్నారని కావున హిందూ భంధువులు అందరు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని మండలి నిర్వాహకులు తెలిపారు.

## నూతన ఎస్సైసురేష్‌ను కలిసిన వైసిపి నాయకులు



**తుగ్గలి,డిసెంబరు 21,ప్రభాతవార్త:** తుగ్గలి పోలీసు స్టేషన్‌లో నూతనంగా భాధ్యతలు చేపట్టిన ఎస్సై సురేష్ ను ఆదివారం జడ్పీటిసి పులికొండ నాయక్, వైసిపి జిల్లా ఉపాధ్యాక్షుడు జిట్టా నాగేష్ యాదవ్, మాజీ జడ్పీటిసి నారాయణ నాయక్‌లు ఎస్సైని మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సంధర్భంగా ఎస్సై మాట్లాడుతు ప్రజల శాంతి భద్రతలకు అందరు సహకరించాలని కోరారు. గ్రామాలలోని ప్రజలు, ప్రజా ప్రతినిధులు సహకరిస్తే అందుబాటులో ఉండి సేవలు అంధిస్తామని తెలిపారు. వైసిపి కార్యకర్తలు కృష్ణనాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యవంతమైన బాలుర కొరకే పల్స్ పోలియో చుక్కలు



**వెలుగోడు,డిసెంబర్ 21,ప్రభాతవార్త:** పోలియో రహిత సమాజ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పల్స్ పోలియో కార్యక్రమమని దీంతో మంచి ఫలితాలు వచ్చి చిన్నారులు ఆరోగ్యవంతులగా ఉంటారని శ్రీశైలం నియోజకవర్గం బుడ్డా రాజశేఖర్‌రెడ్డి అన్నారు. ఆదివారం వేల్పనూరు గ్రామంలోని ఆరోగ్య కేంద్రంలో మరియు వెలుగోడు పట్టణంలోనపి ఇందిరా నగర్ ఎంపియుపి స్కూల్ వద్ద ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కార్యక్రమాన్ని చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు ఎమ్మెల్యే ప్రారంభించారు. వైద్యాధికారులు, మండలస్థాయి అధికారులు, తెదేపా నాయకులు అన్నారపు శేశిరెడ్డి, మాజీ సర్పంచ్ అబ్దుల్‌కలాం, మొమిన్ రసూల్, రఘుస్వామిరెడ్డి, వీరభద్రుడు, ఖలీల్, డాక్టర్,జాకీర్‌హుస్సేన్, సయ్యద్, చంద్ర, జనసేన నాయకులు చాలుభాషా, వలి పాల్గొన్నారు.

## ఆదోని జిల్లా కోసం పూర్వపు విద్యార్థులు మద్దతు



**ఆలూరు,డిసెంబరు 21,ప్రభాతవార్త:** ఆదోని జిల్లా కోసం జేఏసీ ఆధ్వర్యంలో 10వ రోజు కొనసాగింది. ఆదివారం జరిగిన రిలే దీక్షలో 1997-98 సంవత్సర పూర్వపు విద్యార్థులు పాల్గొని మద్దతు తెలిపారు. ఈ సంధర్భంగా కె.ఎల్.రామచంద్రారెడ్డి మాట్లాడుతు ఆదోని జిల్లా ఏర్పాటు అనేది ఈ ప్రాంత ప్రజల న్యాయమైన హక్కు అని ప్రభుత్వం వెంటనే స్పంధించి జిల్లా ప్రకటన చేయాలని ఇది ఈనాటి కోరిక కాదని గత కొన్నేళ్ళుగా కోరుతున్న కోరిక అని ఆయన తెలిపారు. పూర్వపు విద్యార్థులు శేఖర్, మహబూబ్‌బాషా, షేక్షావలి, వేమన్న, రమేష్‌బాబు, చంద్రశేఖర్ గౌడ్, రాంప్రసాద్ తదితరులు పాల్గొనానరు.

## వెల్దుర్తి మండలంలో విజయవంతమైన పల్స్‌పోలియో



**వెల్దుర్తి, డిసెంబర్ 21, ప్రభాతవార్త :** వెల్దుర్తి మండలంలో ఆదివారం నిర్వహించిన పల్స్‌పోలియో కార్యక్రమం విజయవంతం అయ్యింది. మండలంలోని అన్ని గ్రామాల్లో ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు, అధికారులు, సూపర్‌వైజర్లు, వైద్యసిబ్బంది, అంగన్ వాడీటీచర్లు, ఆశావర్కర్లు కలిసి పోలియోబూత్‌ల వద్దకు వచ్చిన 0 నుంచి 5 సంవత్సరాలలోపు చిన్నారులకు పోలియోచుక్కలు వేశారు. మండలం లో దాదాపు 95 శాతంకు పైగా ఈ కార్యక్రమం జరిగినట్లు తెలిసింది.ఈ కార్యక్రమంలో భాగంగా వెల్దుర్తిలో తెదేపా సీనియర్ నాయకులు,మాజీ ఎంపిపి యల్.ఇ.జ్ఞానేశ్వర్‌గౌడ్,గుంటుపల్లిలో ఈదుల వెంకటరాముడు, ఎస్.బోయినపల్లిలో గ్రామసర్పంచ్ నర్సింగ్ శివజ్యోతి చేతుల మీదుగా చిన్నారులకు పోలియో చుక్కలు వేయించారు. గోవర్ధనగిరి పిహెచ్‌సికి సంబంధించి మదార్‌పురం, గోవర్ధనగిరి, బింగిదొడ్డి గ్రామాల్లో పోలియోబూత్‌లను జిల్లా ఎస్సీడిసిడి నోడల్‌ఆఫీసర్ సందర్శించారు.వారి వెంట వైద్యాధికారులు డాక్టర్.నవీన్‌కుమార్, డాక్టర్.శ్రీధర్‌రెడ్డి పాల్గొన్నారు.

## బొమ్మిరెడ్డిపల్లిలో గడ్డివాము దగ్ధం



**వెల్దుర్తి, డిసెంబర్ 21, ప్రభాతవార్త :** మండలంలోని బొమ్మిరెడ్డిపల్లి గ్రామంలో ఆదివారం గ్రామసర్పంచ్ భర్త మధుసూధన్‌రెడ్డికి చెందిన గడ్డివాము అగ్నికి ఆహుతయ్యింది.అటుగా వెళ్తున్న గ్రామతలారి గమనించి ఈ విషయాన్ని గ్రామంలో పికెట్‌లో ఉన్న పోలీసులకు సమాచారం ఇచ్చారు. వారు డోన్‌ఫైర్‌స్టేషన్‌కు,వెల్దుర్తి పోలీసుఅధికారులకు తెలిపారు.దీంతో డోన్ ఫైర్‌ఇంజన్ గ్రామానికి చేరుకొని ఆగడ్డివామును ఆర్పేందుకు చర్యలు తీసుకున్నారు.ఇతను వైకాపాకు చెందిన సర్పంచ్ భర్తగా అందరికి తెలుసు. ఈ గడ్డివాముకు ఎవరు నిప్పు పెట్టారో తెలియదని వారు అన్నారు.దాదాపు రూ.60వేలు ఆస్తినష్టం జరిగినట్లు అంచనా వేశారు.

## పోలియో చుక్కలు వేద్దాం మహమ్మారిని తరిమెద్దాం



**పాములపాడు, డిసెంబరు 21, ప్రభాతవార్తః** నిండు జీవితాలకు రెండు పోలియో చుక్కలు వేసి పోలియో మహమ్మారి రక్కసిని ప్రపంచాన్ని దాటి తరిమెద్దామని మండల ప్రత్యేక అధికారి ఎంఎన్‌వి రాజు, ఎంపీడీవో చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్స్‌పోలియో చుక్కల కార్యక్రమంలో భాగంగా ఆదివారం మండలంలోని తుమ్మలూరు గ్రామంలో సర్పంచ్ వరప్రసాద్‌తో కలిసి ప్రత్యేక అధికారి రాజు, ఎంపీడీవో చంద్రశేఖర్‌లు చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. మండలం లోని వివిధ గ్రామాల్లో పోలియో చుక్కల కార్యక్రమం ఉదయం 6 గంటల నుంచి నిర్వ హించారు. ప్రత్యేక అధికారి, ఎంపీడీవో మాట్లాడుతూ ఆదివారం, సోమవారం, మంగళవారం ఈ మూడు రోజుల్లో తప్పనిసరిగా 0-5 సంవత్సరాల లోపు పిల్లలకు పోలియోచుక్కలు వేయించాలని కోరారు. పోలియో చుక్కల కార్యక్రమంలో మండల వైద్యాధికారిని నాగలక్ష్మిదేవి, వివిధ గ్రామాల ఎఎన్ఎంలు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, అయాలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## చిన్నారులందరికి పల్స్‌పోలియో చుక్కలు



**రుద్రవరం, డిసెంబరు 21, ప్రభాతవార్తః** మండలంలోని ఆలమూరు ప్రాథమిక ఆరోగ్యకేంద్ర పరిధిలోని మరియు నర్సాపురం ఆరోగ్యకేంద్రపరిధిలోని గ్రామాల్లో 0-5 సంవత్సరాల లోపు పిల్లలందరికి పల్స్‌పోలియో చుక్కలు ఆదివారం వేయడం జరిగిందని వైద్యాధికారులు అమర్నాథ్‌రెడ్డి, నాగశ్రీజారెడ్డి, బాబులు అన్నారు. ఆలమూరు ప్రాథమిక వైద్యాధికారులు మాట్లాడుతూ తమ పరిధిలోని 2561 చిన్నారులకు గాను 2433 మంది చిన్నారులకు పల్స్‌పోలియో చుక్కలు వేయడం జరిగిందన్నారు. అలాగే నర్సా పురం ప్రాథమిక ఆరోగ్యకేంద్ర వైద్యాధికారి మాట్లాడుతూ తమ పరిధిలోని 540 మంది చిన్నారులకు గాను 530 మంది చిన్నారులకు పల్స్‌పోలియో చుక్కలు వేసి 98 శాతం పూర్తిచేశామన్నారు. ఇంకా ఇంటివద్దనే వున్న చిన్నారులకు గడప గడపకు తిరిగి పూర్తిగా వందశాతం చిన్నారులకు పల్స్‌పోలియో చుక్కలు వేస్తామన్నారు. వైద్యసిబ్బంది అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు



**ఆళ్లగడ్డ, డిసెంబరు 21, ప్రభాతవార్తః** ప్రజా నాయకుడు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఆదివారం స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో మాజీ శాసన సభ్యులు గంగుల బిజేంద్రారెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు కార్యకర్తలు గంగుల అభిమానుల మధ్య కేక్ కట్‌చేసి ఘనంగా నిర్వహించారు. అనంతరం మాజీ సిఎం జన్మదినం సందర్భంగా ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరంలో వైసీపీ అభిమానులతో అనేకులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. రక్తదానం చేసిన రక్తదాతలకు మాజీ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి జ్యూస్ పండ్లు ఇచ్చి సర్టిఫికెట్లు అందజేశారు. ఆయన మాట్లాడుతూ జననేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినం రాష్ట్ర ప్రజలకు పండుగ దినం అన్నారు. బడుగు బలహీనవర్గాలు ప్రతిఇంటిలో పండుగ దినంగా వేడుకలు నిర్వహించడం హర్షణియం అన్నారు. ప్రజల్లో మంచి నాయకుడిగా ముద్రవేసిన వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి మరోసారి రాష్ట్రంలోఅధికారం చేపట్టడం ఎంతైనా అవసరం అని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ గజ్జల రాఘవేంద్రారెడ్డి, కౌన్సిలర్ గుట్లూరు సుధాకర్‌రెడ్డి, మార్కెట్‌యార్డు మాజీ వైస్ చైర్మన్ నరసింహారెడ్డి, యాదవాడ నరసింహారెడ్డి, వైస్ ఎంపీపీ నరసింహ ప్రసాద్, వైసీపీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉత్కంఠ రేపిన గ్రామ సభలు



**అవుకు రూరల్, డిసెంబరు 21, ప్రభాతవార్తః** నంద్యాల జిల్లా అవుకు మండలంలోని జూనుంతల, కొండమానాయునిపల్లె గ్రామాలను కొలిమిగుండ్ల మండలం లోకి మార్చాలని అధికారులు రెండు గ్రామాల్లో గ్రామ సభలు ఏర్పాటు చేసి ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టారు. ఈగ్రామాల్లో కొందరు కొలిమిగుండ్ల మండలం కావాలని, అవుకు మండలంలో ఉండాలని మరికొందరు గ్రామంలో ఇరువురు పోటాపోటీపడడంతో ఈరెండు గ్రామాల్లో ఎప్పుడు ఏమి జరుగు తుందోనని ఉత్కంఠ నెలకొంది. దీంతో ఏమి జరుగుతుందోనని అధికారులు, పోలీసుల భద్రత మధ్య గ్రామసభలు ఏర్పాటు చేసి ప్రజాసేకరణ చేపట్టిన రెవిన్యూ అధికారులు ప్రజల నుండి సేకరించిన మెజార్టీ ప్రజల మేరకు వాటి అధారంగా అధికారులు కొండమనాయునిపల్లె, జూనుంతల గ్రామాలను అవుకు మండలంలో కొనసాగించడానికి రెండు గ్రామాల ప్రజల అభిప్రాయం మేరకు తీర్మాణం చేసి నంద్యాల జిల్లా ఉన్నతాధికారులకు పంపుతున్నట్లు స్థానిక అధికారులు తెలిపారు.

## కొలిమిగుండ్లలో ఘనంగా వైయస్ జగన్ జన్మదిన వేడుకలు

**కొలిమిగుండ్ల, డిసెంబరు 21, ప్రభాతవార్తః** కొలిమిగుండ్ల మండలంలోని ఎర్రబోతుల వైఎస్సార్‌పార్టీ కార్యాలయంలో ఆదివారం మాజీ సిఎం వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి 53వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా కర్నూలు, నంద్యాల ఉమ్మడి జిల్లాల జడ్పీ చైర్మన్ ఎ ర్రబోతుల పాపిరెడ్డి చేతుల మీదుగా వైయస్ జగన్ జన్మది వేడుకల సందర్భంగా కేక్ కట్‌చేసి ఘనంగా జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. ఈసందర్భంగా జడ్పీ చైర్మన్‌మాట్లాడుతూ గ్రామ పంచాయితీ మరియు ఎంపిటిసి, జడ్పీటిసి ఎన్నికలు రాబోతున్న సందర్భంగా గ్రామాల్లో ప్రతిఒక్కరు పార్టీని బలోపేతం చేసుకోవాలని ఈసందర్భంగా 2029లో వైయస్‌ఆర్ పార్టీని మళ్లి గెలిపించుకొని వైయస్ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకునేవిధంగా గ్రామాల్లో వైసీపీ పార్టీని బలోపేతం చేయాలని ఈసందర్భంగా కార్యకర్తలను కోరారు.

## సంక్షేమ సారధి మాజీ సిఎం జగన్ జన్మదిన వేడుకలు



**కర్నూలు విద్య, డిసెంబరు 21, ప్రభాతవార్తః** సంక్షేమ సారధి మాజీ సిఎం వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ కర్నూలు నగరంలో సూర్యభగవాన్ ఆలయంలో జగనన్నకు ఆ భగవంతుడు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని కోరుతూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రజాసంక్షేమమే లక్ష్యంగా న్యాయం సమానత్వం, సామాజిక భద్రతకు ప్రతిరూపంగా మీరు చేపట్టిన పాలన చిరస్మరణీయమని ప్రజల కోసం అహర్నిశలు శ్రమించే మీ నాయకత్వం మరింత బలంగా నిలవాలని కోరారు. వైఎస్సార్ స్టూడెంట్ రాష్ట్ర కార్యదర్శి కటారుకొండ సాయికుమార్, బీసీ నాయకులు ధనుజయ, రెడ్డిపోగు ప్రశాంత్, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు

**సంజామల, డిసెంబరు 21, ప్రభాతవార్తః** సంజామల మండలం నొస్సం గ్రామంలో జిల్లా పరిషత్ మాజీ చైర మ్న్ మలి ్కరెడ్డి వెంకటసుబ్బారెడ్డి ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. మల్కిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి మాట్లాడుతూ జగనన్న జన్మదినం రాష్ట్రానికి ఓ వెలుగని కొనియాడారు. వైయస్ జగన్‌మోహనరెడ్డి అంటే ఒక సంక్షేమం, ఒక అభివృద్ధి అని వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు పేర్కొన్నారు. వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ఎంతో మంది గుండెల్లో నిలిచారన్నారు. 2029లో మళ్లి వైఎస్సార్‌సీపీ జెండా ఎగురవేస్తామని మల్కిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి అన్నారు. నొస్సం వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు బైరెడ్డి భాస్కర్‌రెడ్డి, వైసీపీ సీనియర్ నాయకులు మల్కిరెడ్డి రఘురామిరెడ్డి, వైసీపీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రజల కోసం ఆలోచించే వ్యక్తి జగన్‌మోహన్‌రెడ్డి

**కొత్తపల్లె, డిసెంబరు 21, ప్రభాతవార్తః** నిరంతరం ప్రజల కోసం ఆలోచించే వ్యక్తి మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి అని సింగిల్ విండో మాజీ చైర్మన్ రామసుబ్బారెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని సింగరాజుపల్లె గ్రామంలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు అభిమానులు, కార్యకర్తల సమక్షంలో కేక్ కట్‌చేసి ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాల సృష్టికర్త మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి అని జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో పేద, బడుగు, బలహీన మధ్యతరగతి ప్రజలతో పాటు రైతులకు నేరుగా ఇంటివద్దకే సంక్షేమ పథకాలు అందించిన ఏకైక ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి గెలిపించేందుకు అందరం కృషిచేయాలనా న్నారు. ఈకార్యక్రమంలో వైసీపీ నాయకులు నకా ్క సంపత్ కుమార్, అంకిరెడ్డి, మునిరంగ, చింతకుంట కుమ్మరి లక్ష్మయ్య, జక్కరయ్య, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంబరాన్నింటిన జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు



**నంద్యాల, డిసెంబరు 21, ప్రభాతవార్త ప్రతినిధిః** గోస్పాడు మండలం పసులపాడు గ్రామంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు అంబరాన్ని అంటిన సంబరాలు మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి, మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ పీపీ నాగిరెడ్డి వేడుకల్లో పాల్గొని గ్రామ వైసీపీ నాయకులతో బారీ కేక్ కట్‌చేసి సంబరాలు చేసుకున్నారు. జగనన్న జన్మదిన వేడుకల్లో పాల్గొన్నవారందరికి మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిశోర్‌రెడ్డి, మార్క్‌ఫెడ్ మాజీ చైర మ్న్ పీపీ నాగిరెడ్డిలు స్వయంగా భోజనాలు వడ్డించారు. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి పిపి మధుసూధన్‌రెడ్డి, గోస్పాడు మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు రాజశేఖర్‌రెడ్డి, ఎంపిటిసి ప్రసాద్ యాదవ్, సర్పంచులు, గడ్డం లలితమ్మ, పుల్లయ్య, వైసీపీ నాయకులు కాంతారెడ్డి, చిన్న వెంకటసుబ్బారెడ్డి, భీమలింగేశ్వర్‌రెడ్డి, త్రిలింగేశ్వర్‌రెడ్డి, నాగరాజు, నాగేశ్వర్‌రావు, గ్రామ వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## పండుగలా సంక్షేమ సారధి జగన్ జన్మదిన వేడుకలు



**బండిఆత్మకూరు, డిసెంబరు 21, ప్రభాతవార్తః** ప్రజలకు సంక్షేమం అనే పదానికి చిరునామా తెలిపిన ఏకైక వ్యక్తి మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి అని సీనియర్ వైసీపీ నాయకులు దేసు వెంకటరామిరెడ్డి, వైసీపీ మండల కన్వీనర్ భాస్కర్‌రెడ్డిలు అన్నారు. ఈమేరకు మాజీ ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు బండిఆత్మకూరు మండలంలోని అన్ని గ్రామాల్లో ఒక పండుగలా జరుపుకున్నారు. ఉదయం ప్రతిగ్రామంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి కేక్ చేశారు. త్వరలో రానున్నది వైసీపీ ప్రభుత్వమేనని వైసీపీ నాయకులు ధీమా వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో వైసీపీ నాయకులు సంతజూటూరు భూమా రఘునాథ్‌రెడ్డి, కొంగేసు శివశంకర్, దూదేకుల మౌలాలి, దీప్ కాంత్‌రెడ్డి, అవుటాల నాగేశ్వర్‌రెడ్డి, సుబ్బారెడ్డి, లింగాపురం భూమా వెంకటరెడ్డి, భూమి విజయ్‌కుమార్‌రెడ్డి, నర్రెద్దుల సుబ్బారెడ్డి, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ సిఎం జన్మదిన వేడుకలు

**బేతంచెర్ల, డిసెంబరు 21, ప్రభాతవార్తః** రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఆదివారం వైఎస్సార్‌సీపీ పార్టీ శ్రేణులు స్థానిక కార్యాలయం నందు కేక్ కట్‌చేసి ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి, నగర పంచాయితీ చైర్మన్ సిహెచ్ చలం రెడ్డి, సీనియర్ నాయకులు బుగ్గన చంద్రారెడ్డి, ఉర్దు అకాడమి డైరెక్టర్ ముర్తుజా వలి, ముస్లీం మైనార్టీ ఫైనాన్స్ డైరెక్టర్ ఖాజా వుశేన్, వైసీపీ మండల కన్వీనర్ తిరుమలేష్‌రెడ్డిలతో కలిసి కేక్ కట్‌చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి పేదల దైవమని రాష్ట్ర అభివృద్ధి కోసం వివిధ రకాల ప్రాజెక్టులను చేపట్టడంతో పాటు పేదల సంక్షేమం కోసం అనేక రకాల పథకాలు చేపట్టి చెరగని ముద్ర వేసుకున్నారన్నారు. అనంతరం ఒకరికొకరు కేక్‌ను పంపిణీ చేసుకున్నారు. ఈకార్య క్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మర్యాదపూర్వకంగా ఎస్ఐ జయప్పను కలిసిన బండారు బాలరాజు యాదవ్



**రుద్రవరం, డిసెంబరు 21, ప్రభాతవార్తః** మండల కేంద్రంలోని స్థానిక పోలీస్‌స్టేషన్‌లో నూతన ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన ఎస్ఐ జయప్పను మర్యాదపూర్వకంగా మండల టీడీపీ నాయకులు, యాదవ సంఘం అధ్యక్షులు బండారు బాలరాజు యాదవ్ ఆదివారం కలిశారు. వారు మాట్లాడుతూ రుద్రవరం మండల ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన ఎస్ఐ జయప్పను మర్యాద పూర్వకంగా కలిసి శాలువ వేసి పూలమాలలతో ఘనంగా సన్మానించామన్నారు. శాంతిభద్రతల పరిరక్షణకు తమ వంతు సహాయ సహకారాలు పోలీస్ సిబ్బందికి అందిస్తామని ఎస్ఐకి హామి ఇచ్చామన్నారు. టీడీపీ నాయకులు దస్తగిరి పాల్గొన్నారు.

## 1993-94 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**కర్నూలు విద్య, డిసెంబరు 21, ప్రభాతవార్తః** కలుగోట్ల వెల్దుర్తి మండలం జడ్పీహెచ్ఎస్ నందు 1993-94 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు 31 సంవత్సరాల తరువాత అందరు కలుసుకొని వారి యొక్క ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయులతో వారికున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. గురువులకు శాలువ, మెమోంటోలతో ఘనంగా సత్కరించి విందులో పాల్గొన్నారు. అనంతరం సాంస్కృతిక కార్య క్రమాలు, నృత్యాలు నిర్వహించగా అందరికి ఉపాధ్యాయుల చేతుల మీదుగా జ్ఞాపికలను అందించారు. 31 సంవత్సరాల తరువాత అందరం కలుసుకోవడం చాల ఆనందంగా ఉందని జి శేషయ్య,తిమ్మన్న, వుశేన్‌మియా, దేవేంద్రారెడ్డిలు హర్షం వ్యక్తం చేశారు.

# పల్స్‌పోలియో కోసిగిలో 85 శాతం విజయవంతం..



**కోసిగి, డిసెంబరు 21, ప్రభాతవార్త ;**
పసి పిల్లల పాలిట మహామ్మారిగా మారిన పల్స్ పోలియో వ్యాధిపై నిర్వహించిన చుక్కల మందు కార్యక్రమం కోసిగి పరిధిలో 85 శాతం పూర్తి అయింది..ఆదివారం రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన ఈ పల్స్ పోలియోపై పలుచోట్ల కేంద్రాలను ఏర్పాటు చేసారు.. వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంకు సంబందించి మండలంలో మొత్తం 52 పోలియో బూత్‌లన ఒండు ట్రాన్సిస్టర్ పాయింట్ల్‌ను ఏర్పాటు చేసారు.. అలాగే బస్‌స్టాండ్, రైల్వేస్టేషన్‌లో పాటు ఒక మొబైల్ బృందాన్ని కూడా ప్రజలకు అందుబాటులో ఉంచారు..మండలంలో 5 సంవత్సరాల లోపు పిల్లలు సుమారు 10,122 మంది ఉండగా వీరిలో 8,632 మంది పిల్లలకు పోలియో చుక్కల మందును వేయడం జరిగిందని వైద్యాధికారులు తెలిపారు..ఇంకా మిగతా వారికి సోమవారం, మంగళవారాలల్లో చుక్కల మందు వేసి ప్రభుత్వ లక్ష్యాన్ని పూర్తి చేస్తామనా న్నరు..కోసిగిలో జరుగుతున్న ఈ పోలియో కార్యక్రమానికి సంచార చికిత్స నోడల్ అధికారి డాక ్టర్ రఘు హాజరు అయ్యారు..నోడల్ అధికారి రఘు వైద్యశాలలోని పలు రికార్డులను పరిశీలించారు..మండలంలోని ఆరు ఐ రిస్కు ఉన్న ప్రాంతాలలో ఉంటున్న పిల్లలకు కూడా పోలియో చుక్కలను వేసారు.. ఈ కార్యక్రమంలో మెడికల్ అధికారులు డాక్టర్ ఇబ్రహీం, డాక్టర్ రాజా కిరిటీ, వైద్య సిబ్బంది, అంగన్‌వాడీ వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు..

## చిన్నారి బంగారు భవిష్యత్తుకు రెండు చుక్కలు

**బండిఆత్మకూరు, డిసెంబరు 21, ప్రభాతవార్త:**



బండిఆత్మకూరు మండలంలో పల్స్ పోలియో కార్యక్రమం మొదటిరోజు విజయవంతంగా పూర్తిచేసినట్లు వైద్యాధికారులు బావనారెడ్డి, దినేష్‌కుమార్, కవితలు అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చిన్నారుల బంగారు భవిష్యత్తు కోసం ఏర్పాటు చేసిన రెండు పోలియో చుక్కలు చాల అమూల్యమైనవన్నారు. ఈమేరకు మండలంలోని అన్ని గ్రామాల్లో పల్స్ పోలియో కార్యక్రమాన్ని చేపట్టారు. వారు మాట్లాడుతూ 0-5సంవత ్సరాల చిన్నారులదరికి పోలియో చుక్కలు వేయించి చిన్నారుల భవిష్యత్తుకు నిండు నూరేళ్ల రక్షణ కల్పించాలని తల్లిదండ్రులను కోరారు. అన్నిగ్రామాల్లో మూడు రోజులు జరుగుతం దన్నారు. మొదటి రోజు పల్స్ పోలియో సెంటర్ల వద్ద మిగిలిన చిన్నారులకు రెండు రోజులు ఇళ్ళవద్దకే వచ్చి పోలియో చుక్కలు వేయడం జరుగుతుందన్నారు. ఈఅవకాశాన్ని చిన్నారుల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. 1995 సంవత ్సరం నుండి పల్స్ పోలియో కార్యక్రమం నిరంతరంగా నిర్వహిస్తున్నట్లుపోలియో రహిత దేశంగా భారత్‌నిలవాలన్నదే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రధాన లక్ష్యమన్నారు. ప్రభుత్వాల నిరంతర కృషిఫలితంగా ఈకార్యక్రమం విజయవంతం చేయడం జరుగుతుందన్నారు. పోలియో వ్యాధి మూడు రకాలుగా ఉంటుందని అందులో టైపు-2, టైపు-3 రకాలు ప్రపంచవ్యాప్తంగా అన్నిదేశాల్లో పూర్తిగా నిర్మూలించడం జరిగిందన్నారు. అయితే టైపు-1 రకం ఇప్పటికి కొన్ని చట్టుపక్క దేశాల్లో కనిపిస్తున్న నేపథ్యంలో మనమందరి అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందనా న్నరు. వైద్యసిబ్బంది, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు

**ఆళ్లగడ్డ, డిసెంబరు 21, ప్రభాతవార్త:** ప్రజా నాయకుడు వైఎస్సా ్సర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఆదివారం స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో మాజీ శాసన సభ్యులు గంగుల బిజేంద్రారెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు కార్యకర్తలు గంగుల అభిమానుల మధ్య కేక్ కట్‌చేసి ఘనంగా నిర్వహించారు. అనంతరం మాజీ సిఎం జన్మదినం సందర్భంగా ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరంలో వైసీపీ అభిమానులతో అనేకులు స్వచ్ఛందంగా



రక్తదానం చేశారు. రక్తదానం చేసిన రక్తదాతలకు మాజీ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి జ్యూస్ పండ్లు ఇచ్చి సర్టిఫికెట్లు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జననేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినం రాష్ట్ర ప్రజలకు పండుగ దినం అన్నారు. ప్రజల్లో మంచి నాయకుడిగా ముద్రవేసిన వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి మరోసారి రాష్ట్రంలోఅధికారం చేపట్టడం ఎంతైనా అవసరం అని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ గజ్జల రాఘవేంద్రారెడ్డి, కౌన్సిలర్ గుట్లూరు సుధాకర్‌రెడ్డి, మార్కెట్‌యార్డు మాజీ వైస్ చైర్మన్ నరసింహారెడ్డి, యాదవాడ నరసింహారెడ్డి, వైస్ ఎంపీపీ నరసింహ ప్రసాద్, వైసీపీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గూడూరులో ఘనంగా జగనన్న జన్మదిన వేడుకలు



**గూడూరు, డిసెంబర్ 21, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన గూడూరు పట్టణంలో మాజీ ముఖ్య మంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 53వ జన్మదిన వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. స్థానిక వైఎస్ విగ్రహం దగ్గర జరిగిన ఈ వేడుకలకు ఆయా గ్రామాల నుంచి భారీగా వైసీపీ శ్రేణులు భారీగా తరలొచ్చారు. ఈ వేడుకలకు నియోజకవర్గ వైసీపీ నేతలు కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి, ఆదిమూలపు సతీష్‌లు హాజరయ్యారు. ముందుగా శ్రేణులు వైఎస్ విగ్రహంకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శ్రేణులు జగనన్న నాయకత్వం వర్ధిల్లాలి అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు. ఆ తరువాత గూడూరు పట్టణంలో కోడుమూరు అసెంబ్లీ ఇంచార్జ్ ఆదిమూలపు సతీష్ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండేలా ఉచిత కంటి వైద్య శిబిరంను ప్రారంభించారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గూడూరు మండల వైసీపీ నాయకులు గూడూరు నగర పంచాయతీ చైర్మన్ జులపాల వెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్లు పిఎన్ అస్లాం, రెండవ చైర్మన్ లక్ష్మన్న, కౌన్సిలర్లు కుమార్, డ్రైవర్ మద్దిలేటి, నందకిశోర్, టీచర్ కిశోర్, మాజీ జడ్పీటీసీ సభ్యులు ఎల్.వెంకటేశ్వర్లు, పత్తిరంగడు, ఆబేలు, మునగాల రామాంజినేయులు, సత్యాలు, కొండిగేరి గిడ్డయ్య, ప్రభాకర్, టక్కు మధు, రవిప్రతాప్, గంగాధర్, జడ్పీటీసీ మౌలాలి, కోఆప్షన్ సభ్యులు దౌల, మహేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

## నిండు జీవితానికి రెండు చుక్కలు



**అవుకు డిసెంబర్ 21 ప్రభాతవార్త:** చిన్నారుల నిండు జీవితానికి రెండు చుక్కలు శ్రీరామరక్ష అని ఎంపీపీ చల్లా రాజశేఖర్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ చల్లా మాట్లాడుతూ తల్లిదండ్రులు చిన్నారులకు తప్పక పోలియో చుక్కలు వేయించాలని, వారి బంగారు భవిష్యత్తుకు, పోలియో రహిత సమాజ నిర్మాణానికి సహకరించాలని కోరారు. అవుకు మండలంలో 37 బూత్ లను ఏర్పాటు చేసి 3126 మంది చిన్నారులకు పోలియో టీకాలు వేశామని ఉప్పలపాడు పిహెచ్సి డాక్టర్ యశ్వంత్ తెలిపారు. మరో రెండు రోజుల పాటు ఆరోగ్యసిబ్బంది ఇంటింటికీ తిరిగి పిల్లందరికీ పోలియో చుక్కలు వేస్తారన్నారు. వైద్యులు యమునా, నవీన్, హెల్త్ సూపర్వైజర్లు, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## రెండు చుక్కలు నిండు జీవితానికి వెలుగు



**మంత్రాలయం, డిసెంబరు 21, ప్రభాతవార్త;** పిల్లలకు రెండు చుక్కల పల్స్ పోలియో చుక్కలు వేయించడం ద్వారా వారి నిండు జీవితాన్ని కాపాడవచ్చని వైఎస్సార్సీపీ మండలాధ్యక్షులు మండలాధ్యక్షులు గుర్రెడ్డి భీంరెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని 52-బసాపురం గ్రామంలో పిల్లలకు పల్స పోలియో చుక్కలను వేశారు ఆయన మాట్లాడుతూ 0-5 సంవత్సరాల్లోపు పిల్లలకు పోలియో చుక్కలు వేయడం వల్ల పిల్లను వికలాంగ బారిన పడకుండా కాపాడవచ్చన్నారు.

## పోలియో చుక్కల కార్యక్రమములో బీజేపీ నాయకులు



**డోన్ రూరల్, డిసెంబర్ 21, ప్రభాతవార్త :** డోన్ పట్టణంలోని రాజుటాకీస్ వెనక ఉన్న 25వార్డ్ కాలనీలో ఉన్న అంగన్వాడీ లో పోలియో చుక్కల కార్యక్రమం లో బీజేపీ నాయకులు పాల్గొని 5సంవత్సరాలు లోపు ఉన్న పిల్లలు అందరు తప్పనిసరిగా పోలియో చుక్కలు వెంచుకోవాలి అని బీజేపీ రాష్ట్ర నాయకులు కొత్తకాపు హేమసుందర్ రెడ్డి, ఆర్మీ రామయ్య అన్నారు. వారు మాట్లాడుతూ, పిల్లల ఆరోగ్యమే సమాజానికి బలమైన పునాది అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, బీజేపీ నాయకులు జిల్లా ఐటీ సెల్ కన్వీనర్ అరబోలు వీరేష్ , ది.చెన్నారెడ్డి,హరినాయుడు, పిల్లల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మంచి పౌరులుగా కొనసాగితే జాబితానుండి తొలగిస్తాం

**కోవెలకుంట్ల, డిశంబరు 21.ప్రభాతవార్త :**
సమాజములో మంచి పౌరులుగా కొనసాగితే అలాగే మీరు గతంలో చేసిన అసాంఘిక కార్యకలాపాలకు స్వస్తి చెప్పిత రౌడీ షీటునుండి తొలగించడానికి అలోచిస్తామని యస్ఐ.పిమల్లి ఖార్జునరెడ్డి చెప్పారు. అదివారము రాత్రి కోవెలకుంట్ల పోలీసు స్టేషన్ పరిదిలో ఉన్న రౌడీ షీటర్లకు యస్ఐ కౌన్సిలింగ్ ఇచ్చారు. అయన రౌడీ షీటర్లను ఉద్దేశించి మాట్లాడుతూ గతంలో మీరు చేసి అసాంఘిక కార్యకలాపాల వల్ల అమా గ్రామాల్లో అయా వీదిలో ప్రజలకు ఎన్నో ఇబ్బందులు పడ్డారు. అందుకే మీపై రౌడీ షీటరు అనేముద్ర వేశామని అ మచ్చను పోగొట్టుకోవలంటే మీరు మార్పు కావాలని అది వచ్చినదని తేలితే మిమ్ములను అ జాబితా నుండి తొలగిస్తామని చెప్పారు.

## వైయస్ జగన్ బాటలోనే మా ప్రయాణం

**అవుకు, డిసెంబర్ 21, ప్రభాతవార్త :** జననేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి బాటలోనే ఎల్లప్పుడు మా ప్రయాణం ఉంటుందని వైయస్ఆర్సీపీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ చల్లా విఘ్నేశ్వర్ రెడ్డి అన్నారు. ఆదివారం అవుకు మండలంలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అవుకులోని చల్లా ప్రజాభవన్ లో భారీగా తరలివచ్చిన వైఎస్ఆర్సిపి కార్యకర్తల మధ్య చల్లా విగ్నేశ్వర్ రెడ్డి, ఎంపీపీ చల్లా రాజశేఖర్ రెడ్డి, ఉప సర్పంచ్ చల్లా రఘునాథరెడ్డి, వైయస్సార్సీపీ నాయకుడు పోతిరెడ్డి శ్రీనివాసరెడ్డి లు కేక్ కటింగ్ చేశారు. రామాపురం గ్రామంలో వెంకటసుబ్బారెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, మదన గోపాల్ రెడ్డి, గిరి, విశ్వనాథరెడ్డిలు,జూనూతల గ్రామ వైఎస్ఆర్సిపి నాయకులు కేక్ కటింగ్ చేసి సంబరాలు చేసుకున్నారు.

## 31న శ్రీ రంగనాథస్వామి దేవాలయంలో బహిరంగ వేలం

**మద్దికెర, డిసెంబరు 21, ప్రభాతవార్త;**
మండలంలోని పెరవలి గ్రామంలో వెలిసిన శ్రీ రంగనాథస్వామి దేవాలయంలో ఒక సంవత్సరం తలనీలాల పోగు హక్కుకై సీల్డ్ కొటేషన్ కం, బహిరంగ వేలం ద్వారా ఈనెల 31వ తేదీన నిర్వహిస్తున్నట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి వీరయ్య, చైర్మన్ పారా రవికుమార్ ఆదివారం తెలిపారు. మరిన్ని వివరాలకు ఆలయ కార్యాలయాన్ని సంప్రదించాలన్నారు.

## జగనన్న జన్మదిన వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే



**గూడూరు, డిసెంబర్ 21, ప్రభాతవార్త :** రాష్ట్ర వ్యాప్తంగా మాజీ ముఖ్యమంత్రి,వైసీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 53వ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలు కోడుమూరు నియోజకవర్గంలో పలుచోట్ల జగనన్న జన్మదిన వేడుకలు ఎంతో కోలాహలంగా జరిగాయి. అయితే గత కొంత కాలంగా ప్రస్తుత రాజకీయాలకు దూరంగా ఉన్న కోడుమూరు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ జరదొడ్డి సుధాకర్ ఆదివారం జరిగిన జగనన్న జన్మదిన వేడుకల సందర్భంగా తెరపైకి రావడంతో వైసీపీ పార్టీలో కొత్త కలకొట్టుచ్చినట్లు కనిపించింది. ఈ వేడుకలను జరదొడ్డి ఆధ్వర్యంలో తన క్యాంపు కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు తెలుసుకున్న వైసీపీ క్యాడర్ భారీగా డాక్టర్ సుధకార్ క్యాంపు కార్యాలయంకు చేరుకొని జగనన్న దిన వేడుకల్లో పాల్గొన్నారు. ఆయన అనుచర వర్గీయుల మధ్య తన వైసీపీ క్యాంపు కార్యాలయంలో జగనన్న జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే డాక్టర్ జరదొడ్డి సుధాకర్ వైసీపీ శ్రేణుల సమక్షంలో అబివాదం చేసుకుంటూ జగనన్న జన్మదిన కేకును కట్ చేశారు. ఆ తరువాత కేకును శ్రేణులకు సుధాకర్ తినిపించి సంబరం చేసుకున్నారు. ఈ వేడుకలల్లో కోడుమూరు వైసీపీ నాయకులు లాయర్ ప్రభాకర్, ఏకాంబరం, గూడూరు కోడిగుడ్ల రహీం, రఫీక్, ఇర్ఫాన్, రంగన్న పాల్గొన్నారు.

## పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం !



**పెద్దకడబూరు, డిసెంబర్ 21, ప్రభాతవార్త :** పెద్దకడూరు మండలంలో ఆయా గ్రామాల్లో ఆదివారం చేపట్టిన పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతమైంది ఇక ఈ కార్యక్రమంలో ఎంపీపీ శ్రీవిద్య రామ్మోహన్ రెడ్డి టిడిపి నేత నరవ రమకాంత్ రెడ్డి టిడిపి మండల అధ్యక్షులు జి మల్లికార్జున పెద్దకడబూరు చిన్న తుంబలం సొసైటీ చైర్మన్లు మీసేవ ఆంజనేయులు కందనాతి నరసప్ప వీరేష్ గౌడ్ కంబదహాల్ మురళీకృష్ణ నాయుడు చిన్నకడబూరు ఎంజీ నరసన్న కలగట్ల లక్ష్మన్న జాలవాడి ముక్కన్న హెచ్ మరవని సత్య రామలింగ జనార్ధన్ తదితరులు ఆయా గ్రామాల హెల్త్ , అంగన్వాడి సెంటర్లో వైద్య సిబ్బందితో కలిసి పిల్లలకు పోలియో చుక్కలు వేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐదు సంవత్సరాలలోపు పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని ఇంకా ఎవరైనా మిగిలి ఉంటే వారికి ఆశ వర్కర్లు ఇంటి దగ్గరికి వచ్చి పోలియో చుక్కలు వేస్తారని పిల్లలు తల్లిదండ్రులు సహకరించాలన్నారు రెండు పోలియో చుక్కల తో పిల్లలకు బంగారు భవిష్యత్తు ఇవ్వాలన్నారు. ఆయా గ్రామాల అంగన్వాడి కార్యకర్తలు ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## అనస్థీషియా విద్యార్థులకు ఫ్రెషర్స్ డే



**కర్నూలు హాస్పిటల్, అక్టోబర్ 21, ప్రభాతవార్త :** కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల ( జి జి హెచ్) అనస్థీషియా విభాగం ఆధ్వర్యంలో స్కిల్ ల్యాబ్‌లో డిప్లమా ఇన్ అనస్థీషియా ట్రైనింగ్ విద్యార్థులు (2025-2027 బ్యాచ్) కోసం ఫ్రెషర్స్ పార్టీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అనస్థీషియా విభాగాధిపతి డాక్టర్ విశాల మేడం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనస్థీషియా ప్రొఫెసర్ డాక్టర్ సుధీర్ కుమార్ , అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ రాథోడ్ పాల్గొన్నారు. డాక్టర్ విశాల మేడం మాట్లాడుతూ, అనస్థీషియా టెక్నీషియన్ల పాత్ర ఎంతో కీలకమని, విద్యార్థులు నైపుణ్యాలు, క్రమశిక్షణతో ముందుకు సాగాలని సూచించారు. డాక్టర్ సుధీర్ కుమార్ ఎమర్జెన్సీ మరియు ఆపరేషన్ థియేటర్లలో అనస్థీషియా టెక్నీషియన్ల సేవలు అవసరమని పేర్కొన్నారు. అనస్థీషియా టెక్నీషియన్స్ ఎంప్లాయిస్ ప్రతినిధి ఎస్. దినేష్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఆసుపత్రుల్లో అనస్థీషియా టెక్నీషియన్ పోస్టులు భర్తీ చేయాలని కోరారు. డాక్టర్ రాథోడ్ విద్యార్థులు అంకితభావంతో చదువుకోవాలని తెలిపారు. కార్యక్రమం ముగింపులో అతిథులను శాలువాలతో సత్కరించారు. విద్యార్థులకు ఉత్సాహాన్ని కలిగిస్తూ విజయవంతంగా ముగిసింది.

## ప్రభుత్వ ఆసుపత్రిలో పల్స్ పోలియో



**ప్యాపిలి డిసెంబర్ 21, ప్రభాత వార్త :** ప్యాపిలి ప్రభుత్వ ఆసుపత్రిలో ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహించారు. సున్నా నుండి ఐదు సంవత్సరాలలోపు పిల్లలకు పోలియో చుక్కలను మైనార్టీ నాయకులు ఖాజా పీరా, డాక్టర్ రాహుల్ వేశారు.. ఈ సందర్భంగా వారు పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలను వేయించి పోలియో రక్కసిని పారద్రోలాలని కోరారు. పోలియో రహిత దేశంగా భారత్ ను నిలపాలని తెలిపారు. అదే విధంగా ప్రాథమిక పాఠశాలలో టీడీపీ పట్టణ అధ్యక్షులు కొంగనపల్లి మధు పిల్లలకు పోలియో చుక్కలను వేశారు.ఈ కార్యక్రమంలో చల్ల వీర, ఎస్కేవలి, పుల్లయ్య, శ్రీనివాసులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు..

## పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం



**పగిడ్యాల,డిశంబరు 21,ప్రభాతవార్త :** నంద్యాల జిల్లా డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ శారద పగిడ్యాల మండల పరిధిలోని పాలమర్రిలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని పరిశీలించారు. 0-5యేళ్ల చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేస్తున్నారా అనీ డిప్యూటీ డిఎంఅండ్ హెచ్ఓ శారద ఆరాతీశారు. పగిడ్యాల మండలంలోని నెహ్రూనగర్ -1,సచివాలయం పరిధిలోని ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో చుక్కలను ఉదయం పగిడ్యాల ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి డాక్టర్ అనిల్‌కుమార్ ప్రారంభించారు. మండల కేంద్రమైన పగిడ్యాలలో ఎంపిడిఓ సుమిత్రమ్మ, డిప్యూటీ ఎంపిడిఓ అబ్బుర్ రహీం పోలియో చుక్కలు వేశారు. లక్ష్మాపురంలో డాక్టర్ కృష్ణమూర్తి పల్స్ పోలియో చుక్కలు వేశారు. 26బూతులను వైద్యాధికారులు పర్యవేక్షించారు. పగిడ్యాల మండలంలో 0-5యేళ్లలోపు 3207మంది చిన్నారులు వుండగా అందులో 3122 మంది చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేయడం జరిగిందన్నారు. పగిడ్యాలమండలంలో 98శాతం పల్స్ పోలియో చుక్కలు వేయడం జరిగిందనీ పగిడ్యాలప్రాథమిక కేంద్రం వైద్యధికారులు డాక్టర్ కృష్ణమూర్తి , డాక్టర్ అనిల్‌కుమార్ తెలిపారు. పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేసిన అందరికీ వైద్యాధికారులు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించాలి

– రెండు చుక్కలు నిండు జీవితానికి వెలుగు – టీడీపీ పార్టీ సీనియర్ నాయకులు ముద్దన్నగౌడ్



**హొళగుంద, డిసెంబరు 21, ప్రభాతవార్త;** 0-5 సంవత్సరాల్లోపు చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు ఎంతో అమూల్యమని టీడీప పార్టీ సీనియర్ నాయకుడు ముద్దన్నగౌడ్, ఆలూరు తాలూకా మాదాసి మాదారి కురువ సంఘం ప్రధాన కార్యదర్శి మల్లయ్యలు పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని పెద్దహ్యాట గ్రామంలో అంగన్‌వాడీ ఉపాధ్యాయులు మేకరాణి, హెల్పర్ లక్ష్మిలతో కలిసి చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేశారు. వారు మాట్లాడుతూ మీ పిల్లలకు జ్వరం, విరేచనాలు లేదా ఇతర అనారోగ్యం ఉన్నా పోలియో చుక్కలు వేయించడానికి అభ్యంతరం లేదన్నారు. మీరు ప్రయాణంలో, రైలే వ్వేస్టేషన్, బస్టాండులు, విమానాశ్రయాల్లో ఉన్నా సరే మీ పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు వేయించాలన్నారు. బిడ్డ అంగవైకల్యాన్ని ఎదుర్కొనే ఏకైక మార్గం పల్స్ పోలియోని వారన్నారు.

## మాజీ ముఖ్యమంత్రి పుట్టినరోజు వేడుకలు

**డోన్ రూరల్, డిసెంబర్ 21, ప్రభాతవార్త :**
రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజును పురస్కరించుకొని ఆదివారం డోను పట్టణంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు రాష్ట్ర మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి ఆదేశాల ఎంపీపీ రేగటి రాజశేఖర్ రెడ్డి జిల్లా వాలంటరీ విభాగ అధ్యక్షులు పోస్ట్ ప్రసాద్ జడ్పిటిసి బద్దల రాజకుమార్ ఆధ్వర్యంలో మేరకు బ్లడ్ డొనేషన్ కార్యక్రమాన్ని చేపట్టారు ఈ కార్యక్రమానికి మండలంలోని యువ నాయకులు ఎక్కువ మంది వచ్చి బ్లడ్ డొనేషన్ ఇవ్వడం చాలా సంతోషకరంగా ఉందని ఎంపీపీ రేగటిరాజశేఖర్ రెడ్డి అన్నారు అనంతరం పాత బస్టాండ్ నందు అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు ఈ జన్మదినం వేడుకల్లో మండలంలోని యువకులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని బ్లడ్ ను అందించారు ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ పార్టీ కౌన్సిలర్లు ఎంపీటీసీలు సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## అడవిలో జరిగే అగ్ని ప్రమాదాలపై ముందస్తు చర్యలు..



**ఆత్మకూరు డిసెంబర్ 21 ప్రభాతవార్త:** అడవిలో జరిగే అగ్ని ప్రమాదాలు నివారించే విధంగా అటవీశాఖ ఉన్నత అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవడం జరిగిందని ఎన్ ఎస్ టి ఆర్ నంద్యాల సర్కిల్ ఫీల్ డైరెక్టర్ విజయకుమార్ తెలిపారు. ఆదివారం పట్టణంలోని అటవీశాఖ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎఫ్ డి పి టి విజయ్ కుమార్ మాట్లాడుతూ ఎన్ ఎస్ టి ఆర్ పరిధిలోని ఆత్మకూరు, గిద్దలూరు, మార్కాపురం, నంద్యాల డివిజన్లో అగ్ని ప్రమాదాలు నివారించేందుకు అడవిలో ఫైర్ లైన్స్ ఏర్పాటుకు కృషి చేస్తున్నామని అన్నారు. ముఖ్యంగా నల్లములలో నివసించే వన్య ప్రాణులను సంరక్షణ చేసే విధంగా చర్యలు చేపట్టామని వివరించారు. ప్రస్తుతం ఎన్ ఎస్ టి ఆర్ పరిధిలో జరుగుతున్న వన్య ప్రాణుల వేట ఉచ్చులు స్మగ్లర్ల పై ప్రత్యేక నిగా ఉంచి ఉచ్చులు,స్మగ్లర్ల పై ప్రత్యేక నిగా ఉంచి అటవీశాఖ అధికారులు అడవుల సంరక్షణ కోసం విధులు నిర్వహిస్తున్నారని గుర్తు చేశారు. ప్రస్తుతం జరుగుతున్న అడవుల సంపదలపై వివిధ రకాల సొసైటీల ద్వారా చేతివృత్తులకు ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా చొరవ తీసుకుంటామని అన్నారు. అడవిలో జరిగే నేరాలను అరికట్టే విధంగా థర్మల్ డ్రోన్ కెమెరాలతో దాదాపుగా 20 కి పైగా ప్రత్యేక టీములను నిర్వహించామని తెలియజేశారు. ఏదైనా సమస్యలు ఉంటే నేరుగా అడవిశాఖ అధికారుల దృష్టికి తీసుకొని వస్తే ఆ సమస్యను పరిష్కరించే విధంగా అటవీ శాఖ అధికారులు పరిపాలన చేస్తున్నారని వివరించారు. వీరి వెంట ఆత్మకూరు డిప్యూటీ డైరెక్టర్ విగ్నేష్ అప్పావు, రేంజర్లు కృష్ణ ప్రసాద్, ప్రణతి భాయ్, తాహిర్లు పాల్గొన్నారు.

## రెండు పోలియో చుక్కలతో చిన్నారులకు బంగారు భవిష్యత్



**గడివేముల, డిసెంబరు 21, ప్రభాతవార్త;** రెండు పోలియో చుక్కలు చిన్నారుల బంగారు భవిష్యత్ కోసమేనని పీఏసీసీఎస్ చైర్మన్ దేశం సత్య నారాయణరెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రమైన గడివేములలోని శ్రీ పేట లక్ష్మి చెన్న కేశవస్వామి ఆలయం అరుగు వద్ద పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించారు. దేశవ్యాప్తంగా 1995 సంవత్సరం నుంచి పల్స్ పోలియో కార్యక్రమం నిరంతరంగా నిర్వహిస్తున్నారని, పోలియో రహిత దేశంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల లక్ష్యమని ఆయన తెలిపారు. ప్రతి చిన్నారి బంగారు భవిష్యత్ కోసం రెండు పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించుకోవాలన్నారు. ప్రయాణాలలో ఉన్న పిల్లలు బస్‌స్టేషన్‌ల వద్ద, మార్కెట్‌ల వద్ద, పలు కేంద్రాలు ఏర్పాటు చేసి చిన్నారులందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని సూచించారు. పోలియో చుక్కలు వేయించుకోలేని చిన్నారులకు కటుంబాల వద్దకే వైద్య సిబ్బంది వచ్చి పోలియో చుక్కలు వేస్తారన్నారు. పుట్టిన ప్రతి పిల్లవాడికి పోలియో చుక్కలతో పాటు ప్రభుత్వం సూచించిన అన్ని టీకాలు వేయాల్సిన అవసరం ఉందని, ప్రిఒక్కరూ తప్పకుండా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. మండలవ్యాప్తంగా అన్ని గ్రామాల్లో పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహించారు. అంగన్‌వాడీ వర్కర్లు, ఆశావర్కర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా పర్యటనలో ఏపీ ఎస్టీ కమిషన్ సభ్యులు



**కర్నూలు అర్బన్, డిసెంబర్ 21, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర షెడ్యూల్డ్ గిరిజన కమిషన్ సభ్యులు పి. వెంకటప్ప జిల్లాలో పర్యటించారు. కర్నూలులోని గిరిజన భవన్ నందు ఆయనకు ఘనంగా అభినందన సభను ఏర్పాటు చేశారు. అభినందన సభలో మాట్లాడిన పి. వెంకటప్ప గిరిజనుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, వారి సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకొని పరిష్కరించేందుకు కమిషన్ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. ముఖ్యంగా గిరిజన విద్య, ఆరోగ్యం, ఉపాధి, భూ సంబంధిత సమస్యలు, సంక్షేమ పథకాల అమలు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులకు సూచించారు. తదనంతరం జిల్లా గిరిజన సంక్షేమ అధికారి దేవల్ల సురేష్, గిరిజన సంక్షేమ శాఖ అధికారులు, సిబ్బంది, ఉపాధ్యాయులు, ప్రిన్సిపల్స్ మరియు ఇతర ఉద్యోగులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. వారు ఎదుర్కొంటున్న సమస్యలు, కార్యాలయాల పనితీరు, పాఠశాలల నిర్వహణ, సిబ్బంది కొరత, మౌలిక వసతులు వంటి అంశాలపై విస్తృతంగా చర్చ జరిగింది. సమావేశంలో పాల్గొన్న ఉద్యోగులు తమ సమస్యలను కమిషన్ సభ్యుని దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా పి. వెంకటప్ప అందరి సమస్యలను విని, సంబంధిత శాఖల అధికారులు తక్షణమే పరిష్కార చర్యలు చేపట్టాలని తగు ఆదేశాలు జారీ చేశారు. అలాగే సమస్యలపై దరఖాస్తులను స్వీకరించి, వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమ గురించి జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి దేవల్ల. సురేష్ మాట్లాడుతూ, ఏపీ ఎస్టీ కమిషన్ సభ్యుల పర్యటన గిరిజనులకు ఎంతో ఉపయోగకరంగా మారిందని, వారి సమస్యలకు ప్రభుత్వ స్థాయిలో పరిష్కారం లభించేలా అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. గిరిజనుల సంక్షేమం కోసం శాఖ ఎప్పటికీ కట్టుబడి ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. గిరిజన సంక్షేమ శాఖకు చెందిన అధికారులు, సిబ్బంది, ఉపాధ్యాయులు, ప్రిన్సిపల్స్‌తో పాటు వివిధ విభాగాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## గోనెగండ్లలో పల్స్‌పోలీయో విజయవంతం

**గోనెగండ్ల డిసెంబరు, 21,ప్రభాతవార్త :**



గోనెగండ్ల మండలంలో పల్స్ పోలియో చుక్కల కార్యక్రమం విజయవంతంగా జరిగిందని డాక్టర్ రంగా రవళి తెలిపారు. మండల వ్యాప ్తంగా 28 గ్రామాల్లో 8059 మంది ఐదేళ్లలోపు చిన్నారులు ఉన్నరని అందులో 7880 మంది చిన్నారులకు ఆదివారం పోలియో చుక్కలు వేయడం జరిగిందన్నారు.ప్రతి గ్రామంలో పంచాయతీ కార్యాలయం,పాఠశాల ప్రాంగం నందు ప్రత్యేక పోలియో చుక్కల కౌటర్లను ఏర్పాటు చేశామన్నారు.ఇందుకు గాను ఆశావర్కర్ల,ఆరోగ్య కార్యకర్తలు,ఏఎన్ఎంలు ఇతర సిబ్బంది పాల్గొని 0 నుంచి 5 ఎళ్ల లోపు పిల్లలకు చుక్కలు వేశారన్నారు.

**విజయవంతం చేసిన టీడీపీ నాయకులు:-**
మండలంలోని ప్రతి గ్రామంలో టీడీపీ నాయకులు ఉదయం నుంచే పోలియో చుక్కల కేంద్రాల చేరుకొని పిల్లలకు చుక్కలు వేశారు.మండల కేంద్రమైన గోనెగండ్లలో టీడీపీ కన్వీనర్ తిరుపతయ్య నాయుడు, బేతాల బడేసా,నూరఅహ్మద్,సర్పంచ్ హైమావతి, చంద్రశేఖర్, వెంకటేశ్వర్లు, మురళి నాయుడు, రాంపురం రఫిక్,ఆయా కేంద్రాల దగ్గర పోలియో చుక్కుల కరా క్రమంలో పాల్గొన్నారు.

## భారీ కేక్‌తో మాజీ సిఎం జన్మదిన వేడుకలు

**కోసిగి, డిసెంబరు 21, ప్రభాతవార్త :** మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను భారీ కేక్‌తో అభిమానుల మధ్య వైకాపా నాయకులు జరుపుకున్నారు.. వైకాపా జిల్లా నాయకులు మురళీమోహన్‌రెడ్డి అధ్యక్షతన కోసిగి మండల వైకాపా నాయకులు కేక్‌ను కట్ చేసి అందరికి పంచారు. రాబోయే రోజుల్లో జగన్‌మోహన్‌రెడ్డి సీఎం అవుతాడని ఆశాభావం వ్యక్తం చేసారు.. ఈ కార్యక్రమంలో పలువురు మండల వైకాపా నాయకులు పాల్గొన్నారు..

## నేడు ఆర్ట్స్ కళాశాలలో క్యాంపస్ ప్లేస్‌మెంట్ డ్రైవ్

**ఆదోనిలీగల్, డిసెంబరు 21, ప్రభాతవార్త;**
ఆదోని పట్టణంలోని ఆదోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో సోమవారం ఉదయం 9;30 గంటలకు క్యాంపస్ ప్లేస్‌మెంట్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు కళాశాల యాజమాన్యం ఆదివారం ఒక ప్రకటనలో తెలిపింది. ఎన్ఐటీ ఫౌండేషన్ వారి సహకారం తో సంయుక్తంగా ఈ ప్లేస్‌మెంట్ డ్రైవ్ నిర్వహిస్తున్నామన్నారు. పట్టభద్రులు అన్ని రకాల సర్టిఫికెట్లతో హాజరుకావాలన్నారు. ఇందులో టీమ్‌లీజ్, టెక్ మహీంద్ర, మెడ్‌ప్లస్, టాల్ బ్రిడ్జ్, ముత్తూట్ గ్రూప్ తదితర ప్రముఖ కంపెనీలు పాల్గొంటాయన్నారు. విద్యార్థులు ప్రతిభ చాటిన వారికి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయన్నారు. మరిన్ని వివరాలకు స్థానిక కళాశాల ప్లేస్‌మెంట్ కో ఆర్డినేటర్‌ను సంప్రదించాలన్నారు.

## జగన్ ప్రభుత్వంలో ప్రజలకు మేలు

**మద్దికెర, డిసెంబరు 21, ప్రభాతవార్త;** వైసీపీ ప్రభుత్వ హయాంలోనే మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలకు మెరుగైన సేవలు అందించాడని మద్దికెర మండల వైఎస్సార్సీపీ కన్వీనర్ మల్లికార్జునయాదవ్ పేర్కొన్నారు. ఆదివారం పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. దివంగత నేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహం ముందు కేకు కట్ చేశారు. వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. జెడ్పీటీసీ మురళీధర్‌రెడ్డి, ఎంపీపీ అనిత, సర్పంచ్ సుహాసిని, గంధం విష్ణు, గద్దల అంజి, డీఎస్, కవిదాస్ పాల్గొన్నారు.

## చదువుకున్న పాఠశాలను, విద్య నేర్పిన గురువులను మరిచిపోరాదు

**దేవనకొండ, డిసెంబరు 21, ప్రభాతవార్త;**



చదువుకున్న పాఠశాలను, విద్య నేర్పిన గురువులను మరిచిపోరాదని దేవన కొండలోని జిల్లా పరిషత్ పాఠశాల 1985-86 బ్యాచ్ పూర్వ విద్యార్థులు వెంకట రాముడు పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం స్థానిక పాఠశాలలో పూర్వపు విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని దేవనకొండకు చెందిన పూర్వ విద్యార్థి వడ్డే వెంకటరాముడు ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా ఆనాడు చదువులు చెప్పిన గురువులకు శాలువా, పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. పాఠశాలలో కలియ తిరిగి ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా పూర్వపు విద్యార్థులు మాట్లాడుతూ 40 ఏళ్ల తర్వాత స్నేహితులందరూ ఒకచోట కలవడం సంతోషంగా ఉందని చెప్పారు. చదువుకున్న పాఠశాల అభివృద్ధికి తోడ్పాటునందిస్తామన్నారు. పేద విద్యార్థుల సంక్షేమానికి కృషి చేస్తామని తీర్మానించారు. అంతకముందు దేవనకొండకు చెందిన వడ్డే వెంకటరాముడు అనే పూర్వ విద్యార్థి తోటి మిత్రులకు దుశ్శాలువాలు, మెమోంటోలతో సన్మానించారు. ఈ సమ్మేళనంలో పూర్వపు విద్యార్థులు వెంకటరాముడు, ఆకుల వీరేష్, బడిగింజల రంగన్న, శ్రీనివాసులు, బసవరాజు, రామాంజనేయులు, రాఘవేంద్రరెడ్డి, ఇంతియాజ్, శ్రీధర్, కౌండిన్య, మురళీధర్, శ్యాంసుందర్, జలంధర్‌గౌడ్, కిశోర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జననేత జగనన్న జన్మదిన వేడుకలు

**నంద్యాల, డిసెంబరు 21, ప్రభాతవార్త ప్రతినిధిః** రాష్ట్ర వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి నివాసంలో శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ బాషా, మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ పీపీ నాగిరెడ్డి, వైసీపీ నేతలు, కార్యకర్తలు, అభిమానుల మధ్య జగనన్న జన్మదిన వేడుకల్లో కేక్ కట్‌చేసి రక్తదాన శిబిరం, ఐ బ్యాంకు ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి మాట్లాడుతూ వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినం రాష్ట్ర ప్రజలకు పండుగ దినం అన్నారు. అధికారంలో ఉన్నప్పుడు వైఎస్సార్ పార్టీ ఆధ్వర్యంలో అనేక జనహిత



కార్యక్రమాలు చేపట్టి ప్రజల గుండెల్లో కొలువైన వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినం ప్రతి ఇంటిలో పేద బడుగువర్గాలు పండుగ దినంగా భావించి సంతోషంగా వేడుకలు జరుపుకోవడం అభినందనీయం అన్నారు. నంద్యాలలో రక్తదాన శిబిరం, ఐ బ్యాంకు ఏర్పాటు చేయడంతో కార్యకర్తలు అభిమానులు స్వచ్ఛందంగా రావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. మరోసారి రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీ అధికారం చేపట్టాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో రాష్ట్ర వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శి దేశం సుధాకర్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి పీపీ మధుసూధన్‌రెడ్డి, వైసీపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబరు కల్లూరు రామలింగారెడ్డి, రాష్ట్ర మహిళా విభాగం కార్యదర్శి శశికళారెడ్డి, మున్సిపల్ చైర్మన్ మాబున్నిసా, వైసీపీ సీనియర్ నాయకులు ప్రహ్లాదరెడ్డి, రామసుబ్బారెడ్డి, మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ విజయశేఖర్‌రెడ్డి, ఎంపీపీ శెట్టి ప్రభాకర్, లీగల్‌సెల్ అధ్యక్షులు రామసుబ్బయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ గంగిశెట్టి శ్రీధర్, జిల్లా కమిటీ సభ్యులు, అసెంబ్లీ కమిటీ సభ్యులు, అభిమానులు పాల్గొన్నారు.

# ప్రమాదవశాత్తు గుంతలో పడి.. 14 గొర్రెలు మృతి

**పత్తికొండ రూరల్ డిసెంబర్ 21 ప్రభాతవార్త :**

ఆదివారం ఉదయం పదిన్నర గంటల సమయంలో పెద్ద హుల్తీ గ్రామానికి చెందిన గొర్రెలు మేతకు తీసుకెళ్లే సమయంలో చిన్నహుల్తి గ్రామ సమీపంలోని బ్రిడ్జి వద్ద గుంతను దాటే క్రమంలో ప్రమాదవశాత్తు గుంతలో ఒకటి మీద ఒకటి పడి 14 గొర్రెలు మృతి చెందిన ఘటన చోటు చేసుకుంది. ఈ ప్రమాదాన్ని వెటర్నరీ అసిస్టెంట్ రవి నాయక్ పరిశీలించి వివరాలను తెలుసుకున్నారు గొర్రెల పెంపకం దారుల నష్టాన్ని పై అధికారులకు తెలియజేసి న్యాయం జరిగేలా చూస్తానని అన్నారు. ఈ ప్రమాదంలో పెద్ద హుల్తి గ్రామానికి చెందిన గొర్రెల పెంపకం దారులు



అయిన మాల కిష్టప్ప, వన్నూరప్ప, మాల వెంకటేశ్వర్లు, మల్లేష్ లకు సంబంధించిన 14 గొర్రెలు ఉన్నట్లు తెలిపారు. మృతి చెందిన గొర్రెలు దాదాపు విలువ రెండు లక్షల వరకు నష్టం వాటిల్లినట్లు గొర్రెల పెంపకం దారులు చెప్పడం జరిగింది. మృతిచెందిన గొర్రెలకు ప్రభుత్వం తక్షణమే నష్టపరిహారం చెల్లించాలి.. చేతి వృత్తిదారుల సమాఖ్య జిల్లా కార్యదర్శి ఎం కార చిన్నహుల్తి గ్రామ సమీపంలో బ్రిడ్జి వద్ద గుంతలో పడి మృతి చెందిన గొర్రెల పెంపకం దారులకు తక్షణమే ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని చేతి వృత్తి దారుల సమాఖ్య జిల్లా కార్యదర్శి ఎం కారన్న డిమాండ్ చేశారు గొర్రెలు మృతి చెందిన ప్రదేశాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో గొర్రెలు మేకలు పెంపకం దారులకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించి 90 శాతం సబ్సిడీ కలిగిన రుణాలను సొంత పూచికత్తుతో ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమం లో సిపిఐ పత్తికొండ మండల కార్యదర్శి గీ కారుమంచి, దూదేకొండ ఎంపీటీసీ పెద్ద వీరన్న, నరసింహులు, మాదన్న పాల్గొన్నారు

## వంద రోజుల ప్రణాళిక సమర్థవంతంగా అమలు చేయాలి

**: సెట్కూరు సీఈఓ డాక్టర్. వేణు గోపాల్.**




**కర్నూలు డిసెంబర్ 21 ప్రభాతవార్త ప్రతినిధి**

జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల మేరకు స్థానిక యస్. ఎ. పి క్యాంప్ సి. ఆర్. ఆర్. మునిసిపల్ ఉన్నత పాఠశాల లో 10 వ తరగతి విద్యార్థులకు పరీక్షలకు ఏ విధంగా సన్నద్ధం కావాలో కౌన్సిలింగ్ ఇవ్వడమైనది. ఈ సందర్భంగా సెట్కూరు సీఈఓ డాక్టర్ వేణుగోపాల్ మాట్లాడుతూ కౌన్సిలింగ్ క్లాస్ కు 116 మంది హాజరయ్యారని, పాఠశాల కు సక్రమంగా హాజరు కాని 13 మంది విద్యార్థుల ను గుర్తించామని, వారు 100 హాజరు అయ్యేలా చర్యలు తీసుకొని వారికి కౌన్సెలింగ్ ఇస్తామని తెలిపారు. రాబోయే పదవ తరగతి పరీక్షలలో 100 ఉత్తీర్ణత కోసం కృషి చేస్తామని తెలిపారు. 2024 వ సంవత్సరం లో 10 వ తరగతి పరీక్షల ఫలితాలలో జిల్లాలో చివరి స్థానం లో ఉన్న పాఠశాలల్లో చదువు లో వెనుక బడిన విద్యార్థుల ను గుర్తించి సెట్కూరు జిల్లా యువజన సంక్షేమ ఆధ్వర్యంలో ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ సర్టిఫైడ్ కౌన్సిలర్లు మరియు ఇతర నిష్ణాతులైన సైకాలజిస్ట్ కెరీర్ కౌన్సిలర్ల ద్వారా కౌన్సిలింగ్ తరగతులు నిర్వహించి 100 ఉత్తీర్ణత సాధించేందుకు చర్యలు చేపడుతున్నామని తెలియ చేశారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట రెడ్డి మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గుడిసె కృష్ణమ్మను కలసిన.. మండల టిడిపి నేతలు

**: అభినందనలు తెలిపిన తెలుగు తమ్ముళ్లు**



**పెద్దకడబూరు డిసెంబర్ 21 ప్రభాతవార్త :**

టిడిపి జిల్లా నూతన అధ్యక్షురాలుగా ఎన్నికైన గుడిసె కృష్ణమ్మను పెద్దకడూరు మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బసలదొడ్డి ఈరన్న కోడిగుడ్ల బొగ్గుల ఏసేపు నాగమ్మ గారి హనుమంత రెడ్డి నల్లమల్ల విజయ్ కుమార్ తదితరులు ఆదివారము ఆమె నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి స్వీట్లు అందజేసి అభినందనలు తెలిపారు ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడు కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ పగ్గాలు ఒక బీసీ మహిళకు అప్పజెప్పడం అభినందనీయమన్నారు టిడిపిలో వెనకబడిన వర్గాలకు అగ్రస్థానం ఉంటుందన్నడానికి గుడిసె కృష్ణమ్మ కు ఇచ్చిన పదవే నిదర్శనం అన్నారు నూతన జిల్లా అధ్యక్షురాలు గుడిసె కృష్ణమ్మ జిల్లాలో టిడిపికి పూర్వైభం తీసుకుని వస్తుందని బీసీ మహిళకు జిల్లా అధ్యక్ష పదవి ఇచ్చిన సీఎం చంద్రబాబు నాయుడు కి యువనేత నారా లోకేష్ కు వారు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో వెంకటేష్ ఆశీర్వాదం పలు గ్రామాల టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు

## మూడోసారి టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్ఎండి ఫిరోజ్

**నంద్యాల, డిసెంబరు 21, ప్రభాతవార్త ప్రతినిధిః**



తెలుగుదేశం పార్టీ రాష్ట్రవ్యాప్తంగా జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులను ప్రకటించగా నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్ఎండి ఫిరోజ్ వరుసగా మూడోసారి ఎన్నికకావడంతో పార్టీ శ్రేణుల్లో హర్షితిరేకాలు కలిగిస్తున్నాయి. తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడుగారి విశ్వాసం, ఆశీస్సులతో ఈ బాధ్యతను మరోసారి అందుకున్న ఎన్ఎండి ఫిరోజ్ నంద్యాల జిల్లాలో పార్టీని మరింత బలోపేతం చేస్తు ప్రజాసేవలో ముందుండాలని ఆకాంక్షిస్తు వారికి మరోసారి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

## సనాతన ధర్మాన్ని ప్రతి హిందువు పాటించాలి

**మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి**



**బనగానపల్లె డిసెంబర్ 21 ప్రభాతవార్త :**

బనగానపల్లె పట్టణం లో జిఎంఆర్ ఫంక్షన్ హాల్ నందు ఆదివారము హిందూ సమ్మేళనం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ,బనగానపల్లె నియోజకవర్గం వైఎస్ఆర్ పార్టీ సీనియర్ నాయకులు కాటసాని ప్రసాద్ రెడ్డి కి హిందుత్వ సభ్యులు ఘన స్వాగతం పలికారు. సభను ఉద్దేశించి మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ సనాతన ధర్మాన్ని ప్రతి ఒక్క హిందువు పాటించాలని హిందుత్వం అనేది ఒక మతం కాదని ఒక జీవన విధానం అని పేర్కొన్నారు. కార్యక్రమానికి నియోజకవర్గ వ్యాప్తంగా ఆయా గ్రామాలకు చెందిన పెద్దలు హాజరయ్యారు.

# నవరత్నాల సృష్టికర్తకు.. జన్మదిన శుభాకాంక్షలు

**: మంత్రాలయం శాసనసభ్యులు బాలనాగిరెడ్డి**

**మంత్రాలయం టౌన్,డిసెంబర్ 21 ప్రభాతవార్త :**

మండల కేంద్రమైన మంత్రాలయం పరిధిలో గల రామపురం గ్రామంలో ఆదివారం మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నవరత్నాల సృష్టికర్త వైయస్ జగన్మోహన్‌రెడ్డి అని, వారు అన్నారు. అలాగే రాష్ట్రంలో ఎంతోమంది ముఖ్యమంత్రులు వచ్చి పోయిన పేదల పక్షాన అన్ని పథకాలు ప్రవేశపెట్టింది ఒకే ఒక మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని అలాంటి ముఖ్యమంత్రిని మళ్లీ మనము కాపాడుకొని ముఖ్యమంత్రి చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని వారు అన్నారు. అంతేకాకుండా నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిపించిన నన్ను నియోజకవర్గ ప్రజల రుణం తీర్చుకోలేనిదని ఊపిరి ఉన్నంతవరకు రాంపురం రెడ్డి సోదరులు ప్రజాసేవకే అంకితమని వారు అన్నారు. కొన్నిసార్లు ప్రభుత్వం నిధులు నాకు



రాకపోయినా మా సొంత ఖర్చులతో ప్రజల కోసం సేవ చేసే భాగ్యం కలిగిందన్నారు. ఇప్పుడున్న టిడిపి ప్రభుత్వం నాయకులు ఏ విధంగా అభివృద్ధి చేస్తారో చేసి చూపించాలని వారు డిమాండ్ చేశారు. అంతేకాకుండా తండ్రికి తగ్గ తనయుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి అని వారు. కొనియాడారు, ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల నాయకులు జి భీమిరెడ్డి, విశ్వనాథరెడ్డి, దశరథ రెడ్డి, పెట్రోల్ బంక్ శీను మంత్రాలయం గ్రామం మేజర్ సర్పంచ్ తెల్ల బండ్ల భీమా, తదితరులు పాల్గొన్నారు.

# కోడుమూరులో.. ఘనంగా వైఎస్ జగన్ జన్మదిన వేడుకులు

**కోడుమూరు,డిసెంబర్ 21, ప్రభాతవార్త ః**

కోడుమూరు మండలం ప్యాలకుర్తి గ్రామంలో ఆదివారం మాజీ ముఖ్యమంత్రి,వైసీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 53వ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి కోడుమూరు వైసీపీ సమన్వయకర్త కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి,కోడుమూరు అసెంబ్లీ ఇంచార్జ్ ఆదిమూలపు సతీష్‌లు హాజరయ్యారు. ముందుగా వైసీపీ శ్రేణులు విగ్రహంకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వైసీపీ నేతలు జననేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన కేకును కట్ చేశారు. ఆ తరువాత కేకును కట్ చేసి వైసీపీ శ్రేణులు ఒకరినొకరు తినిపించికున్నారు. ఈ సందర్భంగా శ్రేణులు జగనన్న



నాయకత్వం వర్ధిల్లాలి అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేసుకున్నారు. రాష్ట్రంలో మళ్లీ జగనన్న రాజ్యంను తీసుకురావాలని ఆ దిశగా పార్టీని గ్రామగ్రామాన బలోపేతం చేద్దామని ప్రతిజ్ఞ పూనారు. ఈ కార్యక్రమంలో కోడుమూరు వైసీపీ జడ్పీటీసీ సభ్యులు బరుసు రఘునాథ్‌రెడ్డి,వైసీపీ కన్వీనర్ బి.రమేష్ నాయుడు,మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు క్రిష్ణారెడ్డి,రవికుమార్‌రెడ్డి,మాదులు,లింగమయ్య,ప్యాలకుర్తి వైసీపీ నాయకులు మున్నా సలీమ్,ప్యాలకుర్తి సర్పంచ్ లద్దగిరి మెహరూన్,ఉపసర్పంచ్ మద్దమ్మ, ఎంపిటీసీ శాంతప్ప, బెండెనవాజ్, రామక్రిష్ణారెడ్డి, ఎం. రెడ్డి,భాస్కరరెడ్డి,వెంకటేశ్వర్లు,ఎంకన్న,రంగన్న,కేశాలు,బాలప్ప,రామిరెడ్డి,సులేమాన్,రాజు,గిడ్డయ్య,మైనార్టీ నాయకులు నజీర్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# హిందూ ధర్మాన్ని.. పరిరక్షించుకోవాలి..!

**– కోసిగిలో వైభవపేతంగా హందూ సమ్మేళనం..**

**కోసిగి, డిసెంబరు 21, ప్రభాతవార్త :**

హిందూ ధర్మాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిపైన ఉందని సద్గురు మర్రిస్వామి తాత స్వామీజీ ఉద్బోదించారు.. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ(ఆర్ఎస్ఎస్) శతాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని ఆదివారం స్థానిక తేరు మైదానంలో హిందూ సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహించారు.. ముందుగా భారతమాత చిత్రపటానికి పూలమాలలు వేసి, జ్యోతి ప్రజ్వాలన చేసిహిందూ సమ్మేళనాన్ని శ్రీశ్రీ సద్గురు మర్రిస్వామి తాత, శ్రోత్రియ బ్రహ్మనిష్ట స్వామిలు ప్రారంభించారు..ఈ సందర్భంగా ఆయనహిందువు లను ఉద్దేశించి అనుగ్రహ భాషణం చేసారు.. సమాజ శ్రేయస్సు, ఐక్యత కోసం నిస్వార్థంగా స్వయం సిద్దంగా పనిచేస్తున్న రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ సభ్యులందరూ అభినందనీయులని, పూజలు, యాగాలు చేసినంత మాత్రాన ధర్మాన్నిసంరక్షించినట్లు కాదని, సాటి మానవుడితో కుల వ్యవస్థ లేని రాష్ట్రీయ సంస్త కార్యకలాపాలు వంద సంవత్సరాలు నిర్విఘ్నంగా జరగడం అద్భుతమన్నారు.. దేశ రక్షణలో భాగంగా వీరు చేస్తున్న కృషి అమూల్యమైనదని, వృతిరీత్యా కులాలు వేరైనా మనంఅందరం హిందువులమని, హిందూ ఐక్యత లోక కళ్యాణ కారకమని అన్నారు..ముఖ్యంగా ఆది అంతం లేని సనాతన ధర్మంలేనిదే ప్రపంచానికి మనుగడే




లేదన్నారు..అనంతరం ప్రధాన వక్త ఆలూరు రాఘవేంద్ర ప్రసంగిస్తూ,సమాజానికి కుల వ్యవస్థరాచపుండులాంటిదని, దాన్ని నయం చేసుకుని సామరస్యత వైపు సాగాలనే లక్ష్యంతో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ దేశంలోప్రారంభమై ప్రపంచం లోనే అతిపెద్ద స్వచ్ఛంద సంస్థగా ఆవిర్భవించి విశ్వవ్యాప్తమైందని తెలిపారు..ఈ సందర్భంగా యువకులుబాలికలు వేసిన కోలాటాలు, భగవద్గీత శ్లోకాలు పలువురిని ఆకర్షించాయి..ఈ సమ్మేళనకు వైకాపా జిల్లా ఉపాధ్యక్షులు మురళీ మోహన్‌రెడ్డి, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు..



# ఒత్తిడి పెంచే దిశలో వైసిపి.. సాగదీసే పనిలో కూటమి..!

**: నేడు రిలే నిరాహార దీక్షలో వైసిపి..**

**ఆదోని విద్య డిసెంబర్ 21 ప్రభాతవార్త:**

గత 40 రోజుల నుండి కర్నూలు జిల్లాలోని పశ్చిమ నియోజకవర్గం పత్తికొండ ఆలూరు ఎమ్మిగనూరు మంత్రాలయం నియోజకవర్గం కలిపి ఆదోని కేంద్రంగా జిల్లాను జిల్లాను జిల్లాను ఏర్పాటు చేయాలని ఈ ప్రాంత ప్రజలు ప్రజాప్రతినిధులు ప్రజాసంఘాలు రాజకీయ పార్టీల జిల్లా సాధన కమిటీ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు కొనసాగుతున్నాయి ఈ క్రమంలోనే ఉద్యమాన్ని ప్రజల సహకారంతో అన్ని వర్గాల ప్రజ లు తారాస్థాయికి తీసుకెళ్లారు ఈ నేపథ్యంలోనే అన్ని నియోజకవర్గాల్లో రిలే నిరాహార దీక్షలు ఈనెల 10న ఆదోని బందు కూడా సంపూర్ణంగా విజయవంతమైంది ఈ నేపథ్యంలోనే ప్రతిపక్ష అధికారపక్ష పార్టీలు ఒకరిపై ఒకరు జిల్లాకు వ్యతిరేకం మీరంటే మీరు అని విమర్శలు చేసుకున్నారు ఈ నేపథ్యంలోనే ప్రతిపక్ష పార్టీని అధికార లక్ష్యం చేసుకుంటూ విమర్శలు గుర్తిస్తుంది ఈ విమర్శలకు చెక్ పెడుతూ సోమవారం వైసిపి పార్టీ ఇంచార్జిలో ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు ప్రజాప్రతి నిధులు పెద్ద ఎత్తు న రిలే నిరాహార దీక్షలో పాల్గొంటున్నారని ఆదోని వైసిపి ఇన్చార్జ్ సాయి ప్రసాద్ రెడ్డి తెలిపారు కూటమినేతిలో అనైక్యతతో జిల్లా సాధన పట్ల శ్రద్ధ చూపడం లేదు అని పలువురు ప్రజలు విమర్శిస్తున్నారు. ఎమ్మిగనూరు ఆదోని నియోజకవర్గం జైహినేతల పోలీస్ ల మధ్య వాగ్వాదం ఇటీవల చోటుచేసుకుంది సొంత పనులు నిమిత్తం ఎమ్మిగనూర్




పత్తికొండ నియోజకవర్గం ఎమ్మెల్యేలు ఆదోని పట్టణానికి వచ్చిన దీక్ష శిబిరం వైపు రాలేదని పలువురు విశ్వయం వ్యక్తం చేస్తున్నారు ఈ క్రమంలో ఎమ్మిగనూరు శాసనసభ్యులు జయ నాగేశ్వర్ రెడ్డి ఎమ్మిగనూరు కేంద్రంగా జిల్లా ఏర్పాటు చేయాలని తాను సీఎం ను కోరనున్నట్లు ప్రకటన చేశారు గత ఐదు క్రితం జిల్లా టీడీపీ అధ్యక్షులు తిక్కారెడ్డి ఆదోని టిడిపి ఇన్చార్జి మీనాక్షి నాయుడు ఆదోని ఎమ్మెల్యే పార్థసారథితో జైహినేతల భేటీలో ఇలాంటి పురోగతి కనిపించకపోవడం విశ్వాయం కోల్పోతుంది కేవలం తాము సీఎం చంద్రబాబు నాయుడు ను జేఏసీ నేతలతో కలిసి ఆదోని జిల్లా చేయాలని వినతి పత్రం ఇవ్వడానికి సహకరిస్తామని జేసీసీ నేతలకు తెలిపారు దీంతో నిరాశ చెందిన జేఏసీ నేతలు జిల్లా ఉద్యమాన్ని మరింత వదులుతోంది త్వరలోనే ఐదు నియోజకవర్గాల బందును కూడా ప్రకటిస్తామని భవిష్యత్ కార్యాచరణను ప్రకటించారు ఇదిలా ఉండగా కూటమినేతల్లో అనైక్యత కారణం వల్ల ఈ ప్రాంత ప్రజల ఆకాంక్ష అయిన జిల్లా ఏర్పాటన కు తాము వ్యతిరేకం అన్న సంకేతాలు పోతే తమ రాజకీయ భవిష్యత్తుకు ఇబ్బందులు తప్పవని కూటమినేతర్లు భావిస్తున్నారు ఈమె అబద్ధంలో వైసిపి మరో అడుగు ముందుకేసి రిలే నిరాహార దీక్షకు ఐదు నియోజకవర్గాల ప్రజాప్రతినిధులు ఇన్చార్జులు ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు పాల్గొని ప్రజల్లో జిల్లా ఆకాంక్షను మరింత ముందుకు తీసుకువెళ్లాలని తమపై వస్తున్న విమర్శలకు సమాధానంగా తాము భవిష్యత్త కార్యాచరణ ను రూపొందించుకోవాలని భావిస్తుంది ఇప్పటికే మంత్రాలయం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి తాము జిల్లా సాధన కోసం రాజీనామాకు కూడా సిద్ధమేనని ప్రకటించడం తెలిసిందే రిలే నిరాహార దీక్షలో ఆదోని వైసీపీ ఇంచార్జ్ సాయి ప్రసాద్ రెడ్డి పత్తికొండ ఇంచార్జ్ పద్మావతి ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి మంత్రాలయం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి ఎమ్మిగనూరు ఇంచార్జ్ రంజిత్ రెడ్డి ప్రజాప్రతినిధులు పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతున్నారు ప్రధాన ప్రతిపక్షం అయినా వైసీపీ జిల్లా ఏర్పాటుకు ముందుకు రావడం ఈ ప్రాంత ప్రజల ఆకాంక్షకు మద్దతు ఇవ్వడం శుభ పరిణామంగా ప్రజలు భావిస్తున్నారు

## శ్రీ ఉమామహేశ్వర స్వామిని దర్శించుకున్న కర్నూలు జిల్లా ఎస్పీ



**బనగానపల్లె డిసెంబర్ 21 ప్రభాతవార్త :**

మండలంలోని యాగంటి లో వెలసిన శ్రీ ఉమామహేశ్వర స్వామి దర్శనార్థం కర్నూలుజిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్, ఐ పి ఎస్ సతీ సమేతంగా ఆదివారము యాగంటి చేరుకొని ఉమామహేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు . ఆలయం చేరుకోగానే ఆలయ సిబ్బంది అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి జ్ఞాపకను తీర్ధ ప్రసాదాలు వారికీ అందజజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు మహేష్ శర్మ సత్యనారాయణ శర్మ లోకనాథ్ శర్మ ప్రవీణ్ శర్మ దేవేంద్ర శర్మ ఆలయ సిబ్బంది రమేష్ బాబు ప్రసాద్ పోలీసులు తదితరులు పాల్గొన్నారు

## మాజీ సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు

**కర్నూలు అర్బన్ డిసెంబర్ 21 ప్రభాతవార్త :**



వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా వేడుకలు జిల్లా వైసీపీ అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్ రెడ్డి ఘనంగా నిర్వహించారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం దగ్గర కేక్ కటింగ్ చేసి స్వీట్లు, పండ్లు పంచి పెట్టారు. అనంతరం రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి రక్తదానం నిర్వహించారు. గవర్నమెంట్ ఆస్పత్రిలోని రోగులకు బ్రెడ్లు, పండ్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్.వి. మోహన్ రెడ్డి, ఎస్.వి. విజయ మనోహరి, ఎస్.వి. జనక్ దత్త రెడ్డి, బి. వై. రామయ్య పాల్గొని జగనన్నకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, జగనన్న పాలనలో పేదల సంక్షేమం, సామాజిక న్యాయం, అభివృద్ధి కార్యక్రమాలు సమర్థవంతంగా అమల య్యాయని పేర్కొన్నారు. ప్రజల హృదయాల్లో జగనన్నకు ఉన్న అభిమానమే ఈ వేడుకల్లో ప్రతిబింబించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలు

**– ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ**




**ఆళ్లగడ్డ, డిసెంబరు 21, ప్రభాతవార్తః**

0–5 సంవత్సరాల లోపు అందరికి పోలియో చుక్కలు వేయించి వారి నిండు జీవితాన్ని పోలియో నుండి కాపాడాల్సిన బాధ్యత తల్లిదండ్రులపైన, మనందరిపై ఉందని ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ తెలిపారు. పట్టణంలోని అర్బన్ ఆరోగ్యకేంద్రంలో ఆదివారం పల్స్‌పోలియో సందర్భంగా చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. అనంతరం అర్బన్ ఆరోగ్యకేంద్ర వైద్యాధికారి నరసింహా, సూపర్‌వైజర్ శాంతకుమారి సిబ్బందితో మాట్లాడి పలు సూచనలు అందించారు. ఈకార్యక్రమంలో మండల స్పెషల్ అఫీసర్ హరిగోపాల్, ఎంపీడిఓ నూర్జహాన్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అల్లూరులో పల్స్‌పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

**నందికొట్కూరు,డిసెంబరు 21,ప్రభాతవార్త:**



మండల పరిధిలోని అల్లూరు గ్రామంలో పల్స్ పోలియో కార్య క్రమాన్ని నియోజకవర్గం ఎమ్మెల్యే చిన్నారులకు పోలియో చుక్కలు వేసి ప్రారంభించారు. ఆదివారం జరిగిన ఈ కార్యక్రమం లో ఎమ్మెల్యే మాట్లాడుతు చిన్నారుల తల్లిదండ్రులు ప్రతి ఒక్కరు భాధ్యతగా చిన్నారులకు తప్పని సరిగా పోలియో చుక్కలు వేయించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చిన్న లక్ష్మయ్య, టిడిపి మండల కన్వీనర్ మాండ్ర సురేంద్రనాథ్‌రెడ్డి, టిడిపి నాయకులు పురుషోత్తంరెడ్డి, మౌలాలి, నవీన్, ఫరూక్, కృష్ణ, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొనా న్నరు.

**ప్రపంచ ధ్యాన దినోత్సవంలో కార్యక్రమంలో పాల్గొన్నా ఎమ్మెలే**

పట్టణ సమీపంలో శ్రీరామచంద్ర మిషన్ నందు నిర్వహించిన ప్రపంచ ధ్యాన దినోత్సవ ఒకే ప్రపంచం.. ఒకే హృదయం కార్యక్రమంలో నియోజకవ్గం ఎమ్మెల్యే గిత్తా జయసూర్య పాల్గొన్నారు. ధ్యానం వలన కలిగే ప్రయోజనాలను మిషన్ నిర్వాహకులు వివరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్‌యార్డు చైర్మన్ వీరంప్రసాద్‌రెడ్డి, టిడిపి మండల కన్వీనర్లు మాండ్రడ సురేంద్రనాథ్‌రెడ్డి, కాతా రమేష్‌రెడ్డి, పలుచాని మహేశ్వర్‌రెడ్డి, పురుషోత్తంరెడ్డి, బాబురెడ్డి, పాల్గొన్నారు.